


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 30 మే 2025 | 12 పేజీలు


## భారతదేశ చరిత్రలోనే వరి సాగులో
# తెలంగాణ నంబర్ వన్..






- అత్యంత పకడ్బందీగా వరి ధాన్యం కొనుగోలు.
- అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం
- అనర్హులకు అందిస్తే అధికారులపై చర్యలు తప్పవు
- కరీంనగర్ ఉమ్మడి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు
- ఆధునిక పద్ధతుల ద్వారా మేజర్ ప్రాజెక్టుల డి- సిల్టేషన్ ప్రక్రియ
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో సుదీర్ఘంగా సమీక్ష..
- హాజరైన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో

### శాంతి భద్రత విషయంలో
## అప్రమత్తంగా ఉండండి

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

సూర్య-గోదావరిఖని:

2లో






### రాజన్న ఆలయంపై వస్తున్న
## అవాస్తవాలు నమ్మవద్దు



- ఈవో వినోద్ కుమార్

సూర్య, వేములవాడ:

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయాన్ని జూన్ 15 నుంచి మూసివేసున్నారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని ఈవో వినోద్ అన్నారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంపై వస్తున్న అవాస్తవాలు నమ్మొద్దని తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయం మూసివేతపై (మిగతా 2లో)




# భారతదేశ చరిత్రలోనే వరి సాగులో తెలంగాణ నంబర్ వన్..



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ పండని విధంగా అత్యధికంగా దేశ చరిత్రలోనే తెలంగాణ వరి సాగులో నంబర్ వన్ గా నిలిచిందని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాలేశ్వరం సుందిళ్ల అన్నారం మేడిగడ్డ బ్యారేజీ లో నుంచి చుక్క నీరు రాకున్నా అధికారుల సహకారం ప్రభుత్వం చేపట్టిన పకడ్బందీ చర్యల వల్ల అత్యధికంగా వరి సాగైందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వానాకాలం పంటల సాగు సన్నద్ధతపై కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్సింగ్ ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య చిన్నమైలు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.. భూభారతి వరి ధాన్యం కొనుగోళ్లపై దాదాపు నాలుగు గంటల పాటు మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో ఎస్సారెస్పీ నీటి విడుదల ప్రణాళికలో స్థానిక ఎమ్మెల్యే, ఎంపి లను భాగస్వామ్యం చేస్తామని అన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు సామర్థ్యం సిల్ట్ కారణంగా తగ్గిందని, రాష్ట్ర ప్రభుత్వం పాలసీ ప్రకారం ఎస్సారెస్పీ రిజర్వాయర్ పూడికతీత, డీ సిల్టేషన్ ఆధునిక పద్ధతుల్లో పూర్తి చేసి పూర్వపు సామర్థ్యం తీసుకొని వస్తామని అన్నారు. అదేవిధంగా కడెం ప్రాజెక్టు తో పాటు ఇతర ప్రాజెక్టుల్లో సిల్ట్ తొలగించేందుకు అత్యాధునిక పద్ధతులను వినియోగిస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాలువలు, తూములు, ఓటి మరమ్మత్తు పనులు ఓ %ఉ% పి క్రింద పూర్తి చేయాలని అన్నారు. ఇందుకు సంబంధించి సాగునీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే ప్రతిపాదన రూపొందించాలని వాటికి సంబంధించిన నిధులు వెంటనే మంజూరు చేస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని ఇందుకు మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ సాకారంతో ముందుకు వెళ్తానని ప్రకటించారు. 28 మే నాటికి యాసంగి పంట కొనుగోలు కోసం రైతులకు రాష్ట్రంలో దాదాపు 13 వేల కోట్లు చెల్లించామని, గత ప్రభుత్వ హయాంలో ఇదే సమయం 2023 సంవత్సరానికి 3 వేల 500 కోట్లు మాత్రమే చెల్లించారని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో రైతులకు మనం 2 వేల 782 కోట్ల చెల్లిస్తే 2023 లో 538 కోట్లు మాత్రమే చెల్లించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం 28 మే నాటికి 67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే , 2023 లో 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కోనుగోలు చేసిందని పేర్కొన్నారు. సింగరేణి భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. బండ్ల వాగు ఎత్తిపోతల పథకాన్ని వారం రోజులలో ప్రారంభిస్తామని, పాలకుర్తి ఎత్తిపోతల పథకం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. నీరు అందు బాటులో ఉండి, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించే ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని అన్నారు. నారాయణపురం రిజర్వాయర్, కొండగట్టు ఎత్తిపోతల పథకం,, కలికోట సూరమ్మ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో రాజకీయాలు ఉండవని మంత్రి తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమల్లో ప్రతిపక్ష ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను కూడా తీసుకుంటామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చెప్పారు. రాజకీయాలు అతీతంగా తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కలెక్టర్లు మరో వారం రోజులపాటు కొనుగోలు పట్ల ప్రత్యేక శ్రద్ధ కొనసాగించాలని , జిల్లాలో అవసరమైన మేర ధాన్యం రవాణా కోసం వాహనాలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్కడా లారీలు కొరత లేకుండా చూసుకోవాలని, కొనుగోలులో జాప్యం జరగవద్దని లారీల కొరత ఉన్నచోట ట్రాక్టర్లను ఏర్పాటు చేసి వెంటవెంటనే మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. భారతదేశంలో మొదటి సారిగా రాష్ట్రంలోనే 84% జనాభాకు ఉచితంగా ఆరు కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు.

మేడిగడ్డ ప్రాజెక్టు అంశంలో జ్యుడీషియల్ కమిషన్ కు నాయకులు సహకరించాలని మంత్రి కోరారు.

జ్యుడిషియల్ కమిషన్ నివేదిక ప్రకారం తప్పనిసరిగా చర్యలు ఉంటాయని అన్నారు. మీడియా మిత్రులకు ఎస్సారెస్పీ దగ్గర అందుబాటులో ఉన్న భూములు పంపిణీకి ఉన్న సమస్యలు పరిష్కరించి త్వరలోనే ఇంటి పట్టాలు కేటాయిస్తామని అన్నారు. కరీంనగర్ మీడియా మిత్రులు ఇండ్ల పట్టాల పంపిణీ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని, మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ తో చర్చించి త్వరలోనే పట్టాలు అందించే కార్యక్రమాన్ని చేపడతామని పేర్కొన్నారు.

ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాలన దక్షత కారణంగా దేశంలోనే అత్యధికంగా వరి పంట మన తెలంగాణ రాష్ట్రంలో సాగు జరిగిందని, అదే స్థాయిలో భారీ ఎత్తున కొనుగోలు కూడా చేశామని అన్నారు. భూ భారతి చట్టంతో పట్టాదారులకు ఎటువంటి నష్టం రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పట్టాదారులను భయభ్రాంతులకు గురి చేసి గతంలో పేరు మారిన పట్టాలు సైతం అసలైన అర్హులకు చేరాలని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు సర్వే నెంబర్, యాజమాన్యం, విస్తరణ, బౌండరి వివరాలు ఉండేలా అందిస్తామని అన్నారు. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందాలని, పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరగాలని అన్నారు.

రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత పాలకుల హయాంలో రైస్ మిల్లుల వద్ద తూకం పేరుతో రైతులు అనేక ఇబ్బందులు గురయ్యారని , ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఎక్కడ ఇబ్బంది రాలేదని అన్నారు. మలక్ పేట, సూరమ్మ, మోతే నారాయణ పూర్, గౌరవెల్లి, దేవాదుల వంటి ప్రాజెక్టు పనులు వేగవంతం పూర్తి చేయాలని కోరారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోకి భూపాలపల్లి హనుమకొండ సిద్దిపేట జిల్లాలు వస్తాయని ఆయా జిల్లా కలెక్టర్లను సైతం ఉమ్మడి జిల్లా వారి సమీక్ష సమావేశాలకు అధికారులు ఆహ్వానించాలని పేర్కొన్నారు. కలెక్టర్లు రాకపోవడం వల్ల ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉండదని కలెక్టర్లు వస్తే వాటిపై చర్చించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ఎక్కడ అవినీతికి ఆస్కారం లేదని అన్నారు. కరీంనగర్ హుస్నాబాద్ నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వహించిందని పేర్కొన్నారు. పదేళ్ల కాలంలో వందల ఇండ్ల నిర్మాణాలను సైతం పూర్తి చేయలేదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం 3500 ఇండ్లను ప్రతి నియోజకవర్గానికి కేటాయిస్తున్నదని తెలిపారు.

# శాంతి భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండండి

**సూర్య-గోదావరిఖని:**

శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఇక్కడి కమిషనరేట్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా గురువారం పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో సీపీ ఇక్కడి తన కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఆయా పోలీస్ స్టేషన్, డివిజిన్, జోన్ల వారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యా ప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్, ప్రస్తుత కేసుల స్థితిగతులపై ఆరా తీశారు. కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగింది అనే అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్‌ల వారిగా స్టేషన్ హౌస్ అధికారులతో సమీక్షా జరిపారు. నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై చర్చించడంతో పాటు, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించాలని సూచించారు. మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగంగా స్పందించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహిరంచాలని, దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని చెప్పారు. చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడంలో అధికారులు సమయస్పూర్తి తో వ్యవహరిస్తూ దర్యాప్తు కోనసాగించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో కలసి చర్చించి అవసరమైన చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా



ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని అన్నారు. తరుచుగా నేరాలకు పాల్పడే నేరస్థులపై సస్పెక్ట్, రౌడీ షీట్ల తెరవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారితో స్నేహపూర్వకంగా, భాధ్యయుతంగా ఉండాలని చెప్పారు. ఇంకా ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, జైపూర్ ఏసీపీ ఏ.వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ విభాగాల ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంపై వస్తున్న అవాస్తవాలు నమ్మవద్దు

(మొదటి పేజి తరువాయి)

కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయన్నారు. భక్తులెవరూ ఈ వార్తలను నమ్మవద్దని,సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయవద్దని కోరారు. వేములవాడ రాజన్న ఆలయంపై ఎలాంటి సమాచారం అయినా అఫీషియల్ గా దేవాదాయ శాఖ నుంచి కానీ, ఆలయ అధికారుల నుంచి వచ్చే సమాచారాన్ని భక్తులు విశ్వసించాలని, ఎవరు కూడా సోషల్ మీడియాలో వస్తున్న అవాస్తవాలను విశ్వసించవద్దన్నారు.

## రాజన్న సేవలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి పార్థసారథి

**సూర్య ,వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి పార్థసారథి దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఎన్నికల కమిషనర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణమండపములో అర్చకులు వారిని ఆశీర్వదించగా, రాజన్న ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.వినోద్ శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట వేములవాడ ఎమ్మార్వో విజయ్ ప్రకాష్ రావు,ప్రోటోకాల్ ఏఈఓ జి.అశోక్ కుమార్,ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య,ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్ ఆలయ సిబ్బంది ఉన్నారు.



## రాజన్న ఆలయ గోశాలలో ఈవో శ్రమదానం

**సూర్య,వేములవాడ**

శ్రీరాజరాజేశ్వరస్వామికి సంబంధించిన తిప్పాపురం గోశాలను ఈవో వినోద్ గురువారం సందర్శించారు. గోశాలలో ఉన్న వరి గడ్డి కట్టాలను పరిశీలించారు. గోవులకు, కోడెలకు భక్తులు ఇచ్చిన వరి గడ్డిని ఆలయ అధికారులు, సిబ్బంది,సేవా సమితి సభ్యులు చేస్తున్న పనిని పర్యవేక్షించారు. తడిచిన వరిగడ్డిని ఆరబెట్టి సంరక్షించే ప్రయత్నం చేస్తున్నారని, అధిక మొత్తంలో వరి గడ్డి భారీ వర్షంతో తడిచిపోయిందని, దీంతో గ్రాసాన్ని ఆరబెట్టి టార్పిన్ కవర్లతో కప్పి సంరక్షించే పనిలో నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. గోశాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,



ఈ అకాల వర్షాలతో కొంతమేరకు ఇబ్బంది విషయం వాస్తవమేనని, ప్రతిరోజు వేములవాడ రాజన్న ఆలయం సంబంధించిన రెండు గోశాలలో సిబ్బంది సమయపాలన పాటిస్తూ పచ్చిగడ్డి వేస్తూ వాటిని సంరక్షిస్తున్నారని అన్నారు. గోశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత మరిన్ని సౌకర్యాలు కోడెలకు,గోవులకు అందుబాటులోకి వస్తాయన్నారు. గోశాలలో ఇబ్బందులు వర్షాభావం నేపథ్యంలో నీటిని తొలగించి బురద సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు.అధిక సంఖ్యలో పలు సేవాసమితి సమితి సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బందితో కలిసి ఈవో వినోద్ సైతం శ్రమదానం చేసి భక్తి భావాన్ని చాటుకున్నారు. వారి వెంట ఆలయ ఈఈ రాజేష్, ఏఈ రామ కృష్ణారావు,గోశాల పర్యవేక్షకులు విజయ్, కూరగాయల శ్రీనివాస్ ఆలయ సిబ్బంది ఉన్నారు.

## నిర్విరామంగా కోనసాగుతున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు


**సూర్య, బోయినపల్లి**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు– అన్నదాతల అవగాహన కార్యక్రమం"ను బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. మనువాడ గ్రామం బోయిన పల్లి మండలంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. ఎం.సంపత్ కుమార్, కె.భవ్య శ్రీ, మండల వ్యవసాయ అధికారి కె.ప్రణీత రెడ్డి, మండల ఉద్యాన అధికారి ch. లోకేష్, ఆయిల్ పామ్ సాగు ప్రతినిధులు ప్రేమ్ సాయి రెడ్డి, శ్రీకాంత్ పాల్గొని రైతులకు అధిక దిగుబడుల కొరకు చేపట్టాల్సిన అధునాతన వ్యవసాయ సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులకు క్షేత్రస్థాయిలో అవసరమయ్యే ఆరు అంశాలు అనగా తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించుకోవాలని, అవసరం మేరకు రసాయనాలను వినియో గించుకుని నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, రశీదులను భద్రపరచు కోవడం ద్వారా కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందవచ్చని,సాగు నీటిని ఆదా చేసి భావి తరాలకు నీటిని అందిం చాలని, పంట మార్పిడి పాటించడం ద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అందరూ చెట్లను పెంచా లని అవగాహన కల్పించారు. వీటితో పాటు వరిలో వివిధ రకాల నూతన వంగడాలు, కూరగాయల సాగు, పంటల్లో చీడ పీడలు నివారణ చర్యలు వివరించారు.రైతులు తమ తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి రవళి, విద్యార్థులు ముకేష్, జాస్మిన్, మనువాడ గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలిస్టర్ వస్త్రా కార్మికులకు కూలి పెంచాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్లలో పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి పవర్లూమ్, వార్పిన్, వైపని కార్మికులకు, టెక్స్ టైల్ పార్క్ కార్మికులకు సంబంధించిన కూలి పెంపు విషయంలో యజమానులతో వెంటనే చర్చలు జరిపించి కూలి పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో కరీంనగర్ డిస్టిక్ లేబర్ కమిషనర్ వినతిపత్రం అందజేశారు. అనంతరం సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి పవర్లూమ్ కార్మికులకు, వార్పిన్, వైపని, టెక్స్టైల్ పార్కు కార్మికులకు కూలి ఒప్పందం ముగిసి సంవత్సరం దాటిన యజమానులు కూలీ పెంచకపోవడంతో కార్మికులకు సరైన వేతనాలు రాక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి కార్మికులకు ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి కూలీ ఒప్పందం జరుగుతుందని ఈ ఒప్పందం 2024 ఏప్రిల్ నెలతో ముగిసి సంవత్స రం దాటినా యజమానులు కూలీ పెంచలేకపోతు న్నారని వెంటనే లేబర్ అధికారులు యజమానులతో చర్చలు జరిపించి కూలి పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల రానున్న రోజుల్లో నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత గంజాయి, మాదకద్రవ్యాలకి దూరంగా వుండాలి

**- ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్**

**సూర్య, ఇల్లంతకుంట**



యువత గంజాయి, మాధక ధ్రవ్యాల కు దూరంగా వుండాలని, వాటికి బానిసై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్ అన్నారు. గురువారం మండలం లోనికందికట్కూరులో పోలీస్ వారి ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీస్ అవగాహన సదస్సుకార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ యువత చెడు మార్గంలో వెళ్లకుండా సరైన మార్గంని ఎంచుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితులలో ఏదైనా సమస్య ఎదురైనచో 100 డయాల్ ఉపయోగించుకోవాలని, పోలీసులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.మహిళలు,చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాత్యాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రానున్న ఎల్లమ్మ తల్లీ జాతర ను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామాస్థులు, యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌కు వెంకటేశ్వర స్వామి చిత్రపటం, తీర్థప్రసాదం అందజేత

**సూర్య, వేములవాడ**



కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలారం రాము శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తిరుపతిలో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు స్వామివారి చిత్రపటం,తీర్థప్రసాదాలు అందజేశారు.మంత్రి పదవి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి రావాలని వెంకటేశ్వర స్వామిని కోరుకోవడం జరిగిందన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య సిరిసిల్ల టౌన్**



కేంద్ర ప్రభుత్వం ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ కిసాన్ మోర్చా,బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాబిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వివిధ ధాన్యాలకు కనీస మద్దతు ధర పెంచడాన్ని స్వాగతిస్తున్నామని,రైతు లేనిదే రాజ్యం లేదన్న నానుడిగా రైతును రాజును చేయడమే లక్ష్యంగా మోడీ చేస్తున్న అభివృద్ధికి అండగా ఉంటామని తెలిపారు.ఈ సందర్భంగా మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ మోర్చా అధ్యక్షులు సుంకరి బాలకిషన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే బీజేపీ లక్ష్యం

**సూర్య,వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో రైతును రాజు చేయడమే బీజేపీ లక్ష్యమని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు అన్నారు. గురువారం నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలు పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మామిండ్ల మోహన్, శ్రీనివాస్ నాయక్, బోడ వెంకటి, అజయ్, అచ్చిత్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండ గ్రామానికి చెందిన కట్ట దుర్గవ్వ లచ్చయ్య కుమారుడు కట్ట రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందరు. గురువారం తడగొండ గ్రామ మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, గ్రామ ఆటో యూనియన్ అధ్యక్షులు కొండ శంకరయ్య ఇరువురు 50 కిలోల బియ్యం మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, శంకర్ తదితరులు ఉన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 30 మే 2025 4


# ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకాన్ని పెంచాలి

### - జిల్లా వైద్యాధికారి కే. ప్రమోద్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో పని చేసే సిబ్బంది రోగులతో మర్యాదగా ప్రవర్తిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకాన్ని పెంచాలని జిల్లా వైద్యాధికారి కే ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం మెట్పల్లి మండలం జగ్గసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దాని పరిధిలోని అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ఆరోగ్య ఉపకేంద్రాలలో అందిస్తున్న సేవలను సమీక్షించారు. ఈ ఆరోగ్య కేంద్రంద్వారా అందిస్తున్న సేవలు, సంబంధిత రికార్డ్స్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసంక్రమిక వ్యాధులైన అధిక రక్తపోటు మధుమేహం చికిత్స పొందుతున్న వారికి కనీసం మూడు నెలలు రెండు సార్లు పరీక్ష చేయాలని తెలిపారు. కాలానుగున వ్యాధుల నియంత్రణ లో భాగంగా ప్రతిరోజూ ఫీవర్ సర్వే చేయాలి దానితో పాటు ప్రతిరోజు డ్రై డే పాటించాలిఅని, దానికి సంబంధించిన చేపట్టిన చర్యలను డైలీ రిపోర్ట్ చేయాలని తెలిపారు. సిబ్బంది అందరూ వారి పరిధిలోని పాఠశాలలో హాస్టల్స్ తప్పకుండా సందర్శించి విద్యార్థుల్లో కాలానుగుణ వ్యాధుల తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, పరిసరాల పరిశుభ్రత గురించి



అవగాహన కల్పించాలని అన్నారు. గత సంవత్సరం జ్వరాలు అధికంగా వచ్చిన గ్రామాలను హైరిస్క్ ప్రాంతాలుగా గుర్తించి, తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు పెంచాలని, వ్యాధిగ్రస్తులను సత్వరంగా గుర్తించి, తగిన చికిత్స అందిస్తూ, పూర్తి కాలం చికిత్స వాడేలా చూడాలని తెలిపారు. రేగుంట దుబ్బవాడ గ్రామాలలో ఏ. సి. ఎఫ్. క్యాంపు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతి ఆరోగ్య కార్యకర్త, ఆశా, అంగన్వాడీ కార్యకర్త, గ్రామ సెక్రటరీ, పట్టణాల లో వార్డు ఆఫీసర్స్, ఆర్ పి.లు మెప్మా సభ్యులు అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలని కోరారు. సీజనల్ వ్యాధులు ఒక సమష్టి బాధ్యతగా ప్రజలను కూడా భాగస్వాములను చేసి సమర్థవంతంగా ఎదుర్కోవాలని కోరారు.ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో పనిచేస్తున్న మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ని ఉద్దేశించి మాట్లాడుతూ, వారు పనిచేస్తున్న సెంటర్లు తనసొంతం చేసుకుని పనిచేయాలని, చదివిన చదువును నేర్చుకున్న నైపుణ్యాలను ప్రజలకు మనస్ఫూర్తిగా పూర్తిగా ఉపయోగించి మెరుగైన సేవలు అందించాలని, ప్రతి సెంటర్లో అవసరమైన అన్ని మందులు ఉండేలా చూసుకోవాలని, గర్భిణీలు, పిల్లలకు వ్యాక్సినేషన్ చేయడము ప్రసవానంతర సేవలు, అంతేకాకుండా పిల్లల మధ్య ఎడం పాటించడానికి, తాత్కాలిక గర్భనిరోధక గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. అంజిత్ రెడ్డి, జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రాజెక్టు అధికారి తులసి రవీందర్, ఏ.ఓ.లవ కుమార్, అసిస్టెంట్ మలేరియా అధికారి ఏ. సత్యనారాయణ, విస్తీరణ ధికారి శ్రీధర్, హెచ్ ఈ. కంటుకం భూమేశ్వర్, పర్యవేక్షకులు బి. మురళీధర్, ఎం. శ్రీనివాస్ స్థానిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఈ విద్యా సంవత్సరం నుండే

# నవోదయ తరగతులు ప్రారంభం

**సూర్య- కోరుట్ల**

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో రెండు జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. కాగా ఇటీవల నిజామాబాద్ ఎంపీ అర్వింద్, ఎట్టి పరిస్థితుల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించాలని నవోదయ అధికారులను ఆదేశించారు. దీంట్లో భాగంగా విద్యాలయాల శాశ్వత,తాత్కాలిక స్థలాలకు సంబంధించి అవసరమైన చర్యలు ప్రారంభించాలని నవోదయ విద్యాలయ సమితి డిప్యూటీ కమిషనర్ గోపాలకృష్ణ లేఖ రాశారు. జగిత్యాల జిల్లాలో శాశ్వత భవన నిర్మాణానికి కోరుట్ల శివారులో గల సర్వేనెంబర్ 923లో, తాత్కాలిక వసతి కొరకు కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్టలో గల బీసీస్ హానర్స్ అగ్రికల్చర్ కాలేజ్,సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ ఎంపిక చేయబడ్డాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని ఎలాంటి వివాదాలు లేని కోరుట్ల శివారులోని 30 ఎకరాల భూమి నవోదయ విద్యాలయ సమితి పేరుపై బదలాయింపు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా శాశ్వత,తాత్కాలిక భవనాల్లో రోడ్లు, నీరు విద్యుత్, టెలికమ్యూనికేషన్ లాంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని లేఖలో ఆయన పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి విద్యాసంస్థ తాత్కాలిక భవనంలో ప్రారంభమయ్యేందుకు అవసరమైన మరమ్మతుల పనుల స్థితిపై నివేదిక అందజేయాలని జవహర్ నవోదయ విద్యాలయ చొప్పదండి (కరీంనగర్) ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. కాగా నవోదయ విద్యాసంస్థను మంజూరు చేయడంతో పాటు ఈ సంవత్సరం నుండే తరగతులు ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవడం పట్ల జిల్లా ప్రజలు ఎంపీ అర్వింద్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## షరతులు లేకుండా ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం పథకాలు అమలు చేయాలి

### - జడ్పీ తాజా మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**సూర్య, రాయికల్**



తెలంగాణా ప్రభుత్వం నిరుపేదలు, నిరుద్యోగులకై అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు,యువ వికాసం సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చెయ్యాలని జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ,మండల నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం ప్రజలను మభ్య పెట్టె విధంగా ఉన్నాయని ఎద్దేవా చేశా రు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,స్థలం కేవలం అర గుంటకే పరిమితం చేయ డంతో ఇందిరమ్మ లబ్దిదారులకు నిరాశే మిగిలే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం నిబంధనలు అతిక్రమిస్తే బిల్లులు చెల్లించకపోవడం దురదృష్టకర మన్నారు. అర గుంటలో ఇల్లు కడితే బంధువులు వస్తే మెదిలే స్థలం ఉండ దని,నిర్మాణం స్థలం పెంచి తధానుగుణంగా రూ.5లక్షలు ఇవ్వడంతో పాటు,అర్హులైన వారందరికీ పథకం వర్తింపచెయ్యాలని డిమాండ్ చేశారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక ఉమ్మడి రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఇంది రమ్మ గృహ నిర్మాణ బిల్లులను అప్పటి టీఆరెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందని గుర్తు చేశారు.కేసీఆర్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు మూడు రంగులు వేసి కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టించింద న్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇత్తేసి పొత్తు కూడిన చందంగా కాంగ్రెస్ పాలన ఉందని విమర్శించారు. నిరుద్యోగ యువతి, యువకుల కోసం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో కూడా క్లారిటీ లేదని,ఓ వైపు శిబిల్ స్కోర్ కు సంబంధం లేదంటూనే మరో వైపు శిబిల్ స్కోర్ ఉన్నవారినే అర్హులుగా ఎంపిక చేశారన్నారు. ఇంటర్వ్యూల పేరుతో ప్రభుత్వం కాలయాపనా చేస్తూ యువతని ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు.పథకం అమలు కూడా దశల వారీగా ఉంటుందనే ప్రచారం నడుస్తున్న తరుణంలో స్పష్టమైన విధి విధానాలు ప్రకటించి అర్హు లైన ప్రతి ఒక్కరికి ప్రకటించిన రుణ పరిమితికే తగ్గట్టుగా సబ్సిడీ రుణలు అందించాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అనిల్ కుమార్,మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ యాదవ్,కో ఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు రాణి సాయి కుమార్,ఉదయ శ్రీ, మైనార్టీ మండల అధ్యక్షులు చాంద్ పాషా,మాజీ ఎంపీటీసీలు నాగరాజు, రాజేందర్ గౌడ్, నాయకులు శ్రీరాముల సత్య శ్రీను, గంగాధర్, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరించాలి

### - జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తహసీల్దార్లు ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరిస్తూ ప్రజల అభిమానం పొందాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సూచించారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీర్పూర్ తహశీల్దార్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ జి.సుజాత ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతుల సమస్యలను తీర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి ద్వారా ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలన్నారు. తహశీల్దార్ వెంట మాజీ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, రిటైర్డ్ తహశీల్దార్ పి.సి. హన్మంత రెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాహుల్ పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోగల తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల జగిత్యాలలో ఇంగ్లీష్, జీవిత నైపుణ్యాలు, మానవీయ విలువలు, కంప్యూటర్ పరిజ్ఞానం అనే అంశాలపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గునుక శ్రీలత తెలిపారు. ఉన్నతి ఫౌండేషన్, గురుకుల సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. డిగ్రీ ఫెయిల్ అయిన, చదువుతున్న విద్యార్థులతోపాటు చదువు మధ్యలో మానేసిన 16 నుండి 25 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఈ శిక్షణకు అర్హులని, ఆసక్తి గల కళాశాల పూర్వ విద్యార్థినులు ఈనెల 30వ తేదీలోపు ఈ కళాశాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

## నూతన తహసీల్దార్గా గుగ్గిళ్ల రమేష్

**సూర్య మల్లాపూర్**



మండల నూతన తహసీల్దార్గా గుగ్గిళ్ల రమేష్ గౌడ్ గురు వారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ వీర్ సింగ్ ఇటీవల బదిలీ కాగా కొడిమ్యాల్ మండలంలో విధులు నిర్వహించిన రమేష్ ను మల్లాపూర్కి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రాజేష్, సిబ్బంది తహసీల్దార్ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## తహసీల్దార్ను కలిసిన మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ సభ్యులు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల తహశీల్దార్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ చైతన్య ను తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్ద గంగారెడ్డి, అంబాల మనోహర్, కోరుట్ల అధ్యక్షుడు రాజేష్ అలాగే బాబురావు మర్యాదపూర్వంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మీసేవ సేవలను ప్రజలకు అందించాలని కలిసి పని చేసుకుంటే ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 30 మే 2025 5


### నాణ్యత ప్రమాణాలు పెంచి
# వినియోగదారులను నిలుపుకోవాలి

- నూతన గనులను సాధించుకోవడానికి కృషి చేయాలి
- పని సంస్కృతిలో మార్పునకు కార్మిక సంఘాల సహకారం తీసుకోవాలి
- కోలిండియా, సింగరేణి పై కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కీలక సమీక్ష
- పాల్గొన్న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రానున్న రోజుల్లో ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వ బొగ్గు సంస్థలు డిమాండ్ కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా సమాయత్త పరిచేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నడుం కట్టింది. ఇందులో భాగంగా కోలిండియా సహా సింగరేణి పై కీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై కీలక దిశా నిర్దేశం చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన ఢిల్లీ నుంచి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి తరపున సంస్థ చైర్మన్ అండ్ ఎండీ నేనావత్ బలరాం నాయక్ హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ నుంచి ఈ సమీక్షలో పాల్గొన్నారు. సి అండ్ ఎండి నేనావత్ బలరాం




నాయక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలపై కూలంకశంగా వివరించారు.

**- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ...**

కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలన్నారు. ఇందు కోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతి మెరుగుపరచాలని సూచించారు. అలాగే ఉత్పత్తి ఖర్చు తగ్గింపునకు సింగరేణి అధికారులు మరియు బొగ్గు మంత్రిత్వ శాఖ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీ ప్రత్యక్షంగా క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతుందని, కమిటీ చేసే ఆచరణాత్మక సూచనలను వెంటనే అమలు జరిపి ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని సూచించారు. వినియోగదారులు సింగరేణి సంస్థకు దూరం కాకుండా ఉండాలంటే నాణ్యతపై కూడా గట్టి దృష్టి పెట్టాలన్నారు.

**- బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్‌దేవ్ దత్ మాట్లాడుతూ...**

బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని, అలాగే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు ధర అందుబాటులోకి తీసుకురావచ్చని, దీంతో అంతిమంగా విద్యుత్ ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయన కోల్ ఇండియా గనులతో పాటు సింగరేణి గనుల పనితీరును, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించారు. సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్.వి.సూర్యనారాయణ రావు (ఆపరేషన్స్), కొప్పుల వేంకటేశ్వర్లు (పి అండ్ పి, పా), ఈడీఎస్ డీఎం.సుభాని పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా బిజెపి ప్రభుత్వం...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



అన్నదాతలకు అండగా ఉండేందుకు బిజెపి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుందని,సరైన సమయంలో అసాధారణ నిర్ణయాలు తీసుకుంటూ దేశాన్ని అభివృద్ధి బాటలో ప్రధాని నరేంద్రమోదీ నడిపిస్తున్నారని పెద్దపల్లి భారతీయ జనతా పార్టీ నేతలు పేర్కొన్నారు. 2025-26 యేడాదికిగానూ 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను పెంచుతూ కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. దీనిలో భాగంగా గురువారం పెద్దపల్లిలోని జెండాకూడలి వద్ద నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ మాట్లాడుతూ, ఈ ఏడాది ఖరీఫ్ పంటల ఎంఎస్పిని ఖర్చు కంటే 50శాతం అధికంగా ఇవ్వాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. దీంతోపాటు రుణాలపై వడ్డీ రాయితీ కూడా రైతులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. దేశంలో 7కోట్ల 75లక్షలకు పైగా కెసిసి ఖాతాలున్నాయన్న వారు, వ్యవసాయానికి సంస్థాగత రుణ ప్రవాహాన్ని కొనసాగించడంలో ఈ మద్దతు చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. ఉత్పాదకతను పెంచడానికి, చిన్న, సన్నకారు రైతుల ఆర్థిక అవసరాలను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వ నిర్ణయం కీలకంగా మారుతుందన్నారు. 2014లో కెసిసి ద్వారా రూ.4కోట్ల 26లక్షలకోట్ల రుణాలివ్వగా, 2024నాటికి అది రూ.10లక్షల 5లక్షలకోట్లకు పెరిగిందని వివరించారు. దీని ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు లాభదాయకమైన ధరలు పొందడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి సహాయపడుతుందని రాకేష్, రమేష్ స్పష్టం చేశారు. అనంతరం రైతులకు మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, యాంసాని వేణు, రాజం మహాంతకృష్ణ, ఉప్పు కిరణ్, సబ్బు మల్లయ్య, బోలవేన సురేందర్, రాజు, గాదాసి సతీష్, సంపత్, మధు, పోగుల రాజు, బొడ్డుపల్లి అంజి, రెండ్ల వేణు, పడాల శీను, బొడ్డుపల్లి కుమార్, శివ, సాయి, అంజి, హరీష్, సతీష్, భోగ గణేష్, అనిల్, సురేష్, ఉదయ్, సుమంత్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మంథని మండలానికి పాఠ్యపుస్తకాల సరఫరా

**సూర్య, మంథని రూరల్**



మంథని మండలానికి 2025-26 సంవత్సరానికి 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 7986 పాఠ్య పుస్తకాలు సరఫరా అయ్యాయి. ఇంకా మండలానికి 1137 పాఠ్య పుస్తకాలు రావాల్సి ఉంది. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు అన్ని పుస్తకాలు వచ్చాయి. 6వ తరగతి సాంఘిక శాస్త్రం, 7వ తరగతి హిందీ, సైన్స్, 8వ తరగతి హిందీ, 9వ తరగతి హిందీ, పర్యావరణం, 10వ తరగతి పర్యావరణం పాఠ్యపుస్తకాలు రాలేదు. జూన్ 2లోగా పాఠ్యపుస్తకాలు సరఫరా చేయనున్నారు.

## ఎస్వోటు జిఎంకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఎస్వోటు జిఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎం.రామ్మోహన్‌ని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు, బోకే అందించారు. ఈ కార్యక్రమంలో రామగిరి గెస్ట్ హౌస్ సూపర్వైజర్ రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలన

**సూర్య -పెద్దపెల్లి రూరల్**



మండలంలోని పెద్దకల్వల ఉపాధి హామీలో జరుగుతున్న కాలువ పనులను ఎంపిడివో కొప్పుల శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలని అన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి నిశాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**సూర్య ఓదెల**



ఓదెల మండలం జిలకుంట గ్రామ మాజీ సర్పంచ్ రౌతు శ్యామ్ రావు గుండెపోటుతో అకాల మరణం చెందడంతో, అలాగే పిట్టల ఎల్లయ్య పల్లి గ్రామానికి చెందిన పిట్టల రాజయ్య మృతి చెందడంతో వీరి కుటుంబాలను జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపగోని సారయ్య గౌడ్ పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పి వారి కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నాను అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, ఓదెల మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు పిట్టల రవికుమార్, పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామ శాఖ అధ్యక్షులు కందుల అశోక్, ఆది కొమురయ్య, దొడ్ల బాపూరావు, కనుకుంట్ల రాయమల్లు, ప్రశాంత్, శశాంక్, సదయ్య పాల్గొన్నారు.

## చిరువ్యాపారులు ఈ శ్రమ్ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి

**సూర్య మంథని**



మంథని పరిధిలోని చిరు వ్యాపారులు ఈ శ్రమ్ పోర్టల్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సహాయ కార్మిక శాఖ అధికారి డి.రవీందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు చిరు వ్యాపారులైన పాలు, పూలు, కూరగాయలు అమ్మేవారు, హెూం సర్వీస్, ఫుడ్ డెలివరీ, ఏసి టెక్నీషియన్లు, గ్రాఫిక్ డిజైనర్లు, వీడియో ఎడిటింగ్ చేసేవారితోపాటు అమెజాన్, ఫ్లిప్ కార్ట్, జొమోటో, స్విగ్గి వంటి పలు సంస్థలలో పనిచేస్తున్న కార్మికులను గిగ్ కార్మికులుగా గుర్తిస్తూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు వారికి వర్తింపచేయనున్నట్లు ఆయన తెలిపారు. దీనికై వారు తమ పేర్లను ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని,పేర్లు నమోదుచేసుకునే కార్మికులకు ఏవైనా సందేహాలుఉంటే హెల్ప్ లైన్ నం.14434కు ఫోన్ చేసి, సందేహాలను నివృత్తి చేసుకోవాలని మంథని సహాయ కార్మిక శాఖ అధికారి డి.రవీందర్ పేర్కొన్నారు.

## సీబీఎస్ఈ సిలబస్ నిర్వహణపై సమీక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ -2 ఏరియా 8వ కాలనీ లోని సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో వచ్చే నెల 12 వ తేదీన నిర్వహించే సీబీఎస్ఈ సిలబస్ ప్రారంభోత్సవ కార్యక్రమం, అడ్మిషన్స్ ప్రాసెస్,స్టాఫ్ రిక్రూట్మెంట్ సంబంధించిన విషయాలపైన ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్యతో ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ శ్రీనివాస్, ఏరియా ముఖ్య అధికారులు పాల్గొని సమీక్షా సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమం సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించడం జరుగుతుండగా ఏర్పాట్లు, కల్పించవలసిన వసతులు, ఇతరత్ర విషయాలపై ఏరియా ముఖ్య అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జయప్రదం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్వోటు జిఎం ఏం.రాముడు, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, పాఠశాల కరెస్పాండంట్ డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్. అనిల్ కుమార్, డిజిఎం(ఐఈ)మురళీకృష్ణ, సివిల్ డిజిఎం ధనుంజయ, హెడ్ మాస్టర్ సుందర్ రావు పాల్గొన్నారు.

# సింగరేణి రిఫర్ ఆసుపత్రులకు రూ.30 కోట్ల నుంచి రూ.100 కోట్లకు పెరిగిన వ్యయం

**-సింగరేణి వైద్య విభాగానికి ఏటా రూ.400 కోట్ల వ్యయం -సింగరేణి ఆసుపత్రులలో పరికరాలు,యంత్రాలు లేవంటే కఠిన చర్యలు**

**-ఆగ్రహం వెలబుచ్చిన సీఅండ్ఎండి నునవాత్ బలరాం నాయక్**

సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించడం కోసం ఖర్చుకు వెనుకాడకుండా అన్ని రకాల వైద్య పరీక్షల యంత్రాలు, ఔషధాలు సమకూర్చడానికి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని ఇప్పటికే పలుమార్లు చెప్పానని, అయినప్పటికీ కొన్ని ఏరియా ఆసుపత్రుల నుండి ప్రతిపాదనలు పంపడంలో ఎందుకు శ్రద్ధ వహించడం లేదు అని సింగరేణి వైద్య శాఖ పై చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రుల ప్రధాన వైద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రుల యాజమా న్యాలు తక్షణమే వారికి కావలసి ఉన్న కనీస వైద్య పరికరాలు, అవసరమైన మందుల ప్రతిపాదనలు పంపించాలని, తన తదుపరి తనిఖీలలో ఏ ఒక్క పరికరం లేదు అనే మాట రాకూడదని హెచ్చరించారు. వార్షిక ప్రణాళిక పేర్లతో సంబంధం లేకుండా ఎప్పటికప్పుడు ఏ ఏ పరికరాలు కావాలన్నది నిర్ధారించుకొని ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఇప్పటికే ఏరియా ఆస్పత్రులకు వైద్యుల్ని కేటాయించామని, ఇంకా అవసరమైన వైద్యుల్ని, టెక్నీషియన్ లను



సమకూర్చేందుకు యాజమాన్యం సంసిద్ధంగా ఉందన్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న రోగులకు ఏరియా ఆసుపత్రుల్లో వైద్యం అందించే అవకాశం ఉన్నప్పటికీ అలా చేయకుండా వెంటనే హైదరాబాద్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని, తద్వారా గత మూడేళ్లలో 30 కోట్ల రూపాయలు ఉన్న రిఫరల్ బిల్లులు ఇప్పుడు రూ.100 కోట్లకు చేరాయి అన్నారు. కంపెనీ డాక్టర్లు తమ సమర్థతను, నైపుణ్యాన్ని చూపించకుండా ప్రతి చిన్న కేసును రిఫర్ చేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది అన్నారు. డాక్టర్లు అంకిత భావంతో వైద్య సేవలు అందించాలని, విధి నిర్వహణలో పూర్తి క్రమశిక్షణ పాటించాలని ఆయన కోరారు. సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం యాజమాన్యం ఏటా రూ.400 కోట్లను వెచ్చిస్తోంది. ఆసుపత్రులను ఆధునికీకరిస్తోందని తెలిపారు. హైదరాబాద్ లోనూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి లో పనిచేస్తున్న వైద్యులంతా పూర్తి అంకిత భావంతో పని చేయాలని, కార్మికుల నమ్మకాన్ని గెలుచుకోవాలని సూచించారు. గతంలో వైద్య సేవలకు నిధుల మంజూరులో అనేక ఆటంకాలు ఉండేవని, కానీ ఇప్పుడు ఎటువంటి కోతలు, తగ్గింపులు లేకుండా నిధులు మంజూరు చేయడానికి యాజమాన్యం సిద్ధంగా ఉందని, ఈ సానుకూల దృక్పథాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ఆసుపత్రుల యాజమాన్యాలపై ఉందని చైర్మన్ పేర్కొన్నారు. కాగా కోవిడ్ వ్యాప్తి జరిగినట్లయితే దానిని ఎదుర్కొనేందుకు అన్ని ఏరియా ఆసుపత్రుల్లో తగిన విధంగా సంసిద్ధమై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం), ఎల్.వి. సూర్యనారాయణ రావు (ఆపరేషన్స్), కొప్పుల వేంకటేశ్వర్లు (పి అండ్ పి, పా), కోల్ మూమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, అన్ని ఏరియా ఆసుపత్రుల ముఖ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీ సమాచారం కోసం బెదిరించే వారిని లెక్క చేయవద్దు

**-గోప్యత గల కంపెనీ డాక్యుమెంట్లను బయటి వారికి ఇస్తే కఠిన చర్యలు**

**-బెదిరింపులకు, ఒత్తిడికి గురి చేసే వారి సమాచారం యాజమాన్యానికి తెలియజేయండి**

**-ఉద్యోగులకు, అధికారులకు డైరెక్టర్ (పీపీ అండ్ పర్సనల్ ) కొప్పుల వెంకటేశ్వర్లు సూచన**



సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థకు సంబంధించిన గోప్యనీయ సమాచారాన్ని తమకు ఇవ్వాల్సిందిగా కొందరు వ్యక్తులు కంపెనీ ఉద్యోగులని, అధికారులని బెదిరిస్తున్నట్లు, ఒత్తిడికి గురి చేస్తున్నట్లు తెలుస్తోందని, ఇటువంటివారు ఏ స్థాయిలో ఉన్న వారైనా లెక్క చేయాల్సిన అవసరం లేదని, కంపెనీకి సంబంధించిన సమాచారాన్ని, కానీ డాక్యుమెంట్లను కానీ ఇతరులు ఎవ్వరికీ ఇవ్వకూడదని సంస్థ డైరెక్టర్ (పిపి మరియు పర్సనల్) కొప్పుల వెంకటేశ్వర్లు గురువారం నాడు ఒక సర్క్యులర్ లో పేర్కొన్నారు. కీలకమైన శాఖలలో ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు తమ విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా ఉండాలని, గోప్యత పాటించాలని, బయటి వ్యక్తుల బెదిరింపులు లేదా ఒత్తిడులకు లోనై, కీలక సమాచారాలను, డాక్యుమెంట్లను ఇతరులకు అందజేయడం దుష్ప్రవర్తనగా భావించడం అవుతుందని హెచ్చరించారు. ఎవరి ప్రలోభాలకు, బెదిరింపులకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. గోప్యత గల సమాచారం కోసం డిమాండ్ చేస్తూ, ఒత్తిడి చేసే వ్యక్తుల సమాచా రాన్ని యాజమాన్యానికి తెలియజే యాలని, ఈ విధంగా ఫిర్యాదు చేసే వారి సమాచారం బయటకు వెల్లడి కాకుండా కంపెనీ జాగ్రత్త వహిస్తుందని, బెదిరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ హెచ్చరిక తర్వాత కూడా ఎవరైనా కంపెనీ యొక్క కీలకమైన, గోప్యనీయ సమాచారాన్ని బయటకు వెల్లడించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఆదేశించారు. అలాగే కంపెనీలో వివిధ కింది శాఖల నుండి పై శాఖల వారికి పంపించే నోట్ ఫైల్స్, ముఖ్యమైన పత్రాలను అత్యవసర సందర్భంలో కంపెనీ మెయిల్ ద్వారా పంపించవచ్చని, కానీ వాట్సాప్ ద్వారా మాత్రం పంపించకూడదని మరొక సర్క్యులర్ లో డైరెక్టర్ పా హెచ్చరించారు. వాట్సప్ ద్వారా పంపిస్తున్న సమాచారం ఇతరులకు లీక్ అయ్యే అవకాశం ఉంది. కాబట్టి దీనిని కంపెనీ నోట్ ఫైల్స్, సమాచార ఫైల్స్ పంపించడానికి వినియోగించవద్దని ఆయన ఆదేశించారు.

# ఇసుక లారీలను నియంత్రించడంలో అధికారులు విఫలం

**- సిపిఎం ప్రజా సంఘాల నాయకులు**

సూర్యమంథని రూరల్



మంథని మండలం గద్దలపల్లి గ్రామంలో బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఇసుక లారీ ప్రమాదానికి గురైందని ప్రమాద సంఘటన స్థలం వద్ద సిపిఎం ప్రజా సంఘాల నాయకులు గ్రామస్తులతో కలిసి గురువారం నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ అడవి సోమనపల్లి క్వారీకి వెళ్లే ఇసుక లారీ దారితప్పి ఖమ్మం పల్లి ఇసుక క్వారీకి వెళ్లడం జరిగిందని అక్కడ ఇసుక లోడ్ చేయకపోవడంతో తిరుగు ప్రయాణంలో డ్రైవర్ మద్యం మత్తులో ఉండి అధిక స్పీడుతో వెళ్లడం వల్ల ప్రమాదం జరిగిందని అన్నారు.ఆ సమయంలో జన సంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని లేకపోతే పెద్ద మొత్తంలో ప్రాణ నష్టం జరిగేదని అన్నారు.రాత్రి సమయంలో ఇసుక లారీలు నడపరాదని నిబంధనలు ఉన్నప్పటికీ రాత్రి సమయంలో విచ్చలవిడిగా ఇసుక రవాణా జరుగుతుందని అన్నారు.డ్రైవర్లు మద్యం సేవించి అధిక లోడుతో అధిక వేగంతో నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఇసుక లారీలను నియంత్రించడంలో సంబంధిత అధికారులు విఫలం చెందారని అన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, గ్రామస్తులు అడ్డూరి రాజయ్య,అడ్డూరి సంపత్,ముత్యాల దుర్గయ్య, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ. జయశంకర్ సర్ పై అభిమానం చాటిన వెల్డింగ్ షాప్ నిర్వాహకుడు

సూర్య జగిత్యాల ప్రతినిధి



జగిత్యాల పట్టణంలోని ఎస్.కే.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ముందు గల తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సారు విగ్రహం కండ్ల జోడు కొందరు పోకిరీలు తొలగించారు. ఇది గమనించి పట్టణంలో వెల్డింగ్ షాప్ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న కల్లెడ గ్రామానికి చెందిన రాళ్ళబండి ప్రసాద్ అభిమానంతో కండ్ల జోడు తయారు చేసి విగ్రహానికి గురువారం అమర్చాడు. ఈ సందర్భంగా ప్రసాద్ ను విగ్రహ వ్యవస్థాపకులు, హైకోర్టు న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ అభినందించారు.

# వరికి మద్దతు ధర రూ. 69 పెంపుపై హర్షం

**- నరేంద్ర మోధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు..బీజేపీ శ్రేణులు**

**- వరికి మద్దతు ధర రూ. 69 పెంచడం హర్షనియం**

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్**

సూర్య గంభీరావుపేట



అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం 2025-26 ఖరీఫ్ సీజన్ కోసం వరితో పాటు 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం గంభీ రావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ స్థానిక నాయకులు రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కోడె రమేష్ మాట్లాడుతూ క్వింటాలకు వరికి రూ. 69 మద్దతు ధర పెంచిందని, ఈ తాజా పెంపుతో వరి మద్దతు ధర రూ. 2369 కి చేరిందన్నారు. ఖరీఫ్ సీజన్ కోసం 14 రకాల పంటలకు కేంద్రం మద్దతు ధర పెంచిందన్నారు. భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో దేశ రక్షణతో పాటు రైతుల క్షేమమే ధ్యేయంగా ప్రతి ఏట పలు రకాల పంటలకు మద్దతు ధర పెంచుతుందని అన్నారు. 60 ఏళ్లు పాలించి రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వంలో 2014 ముందు వరికి రూ. 1350 ఉండేదని 11 సంవత్సరాల కాలంలోరూ. 1019 లు పెంచి ప్రస్తుతం రూ. 2369 నిర్ణయించడం జరిగిందన్నారు. రైతులకు పెట్టుబడి సాయం పెంచినందుకు ప్రధాని మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు గంట అశోక్ నాయకులు రాజు గౌడ్ డాక్టర్ సత్యనారాయణ నాగరాజ్ గౌడ్ శ్రీనివాస్ నర్సింలు వర్షా గౌడ్ ఎల్లెందర్ విగ్నేష్ దేవేందర్ యాదవ్ స్వామి రాజు రెడ్డి నారాయణ శంకర్ ప్రశాంత్ రాజు పుల్యా నాయక్ నరేష్ రైతులు నాయకులు పాల్గొన్నారు.

## పసుపు బోర్డు కార్యాలయం నిజామాబాద్ లో కేటాయింపుపై సంబరాలు

సూర్య జగిత్యాల ప్రతినిధి



జాతీయ పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన సందర్భంగా జగిత్యాల పట్టణంలోని స్థానిక తాసిల్ చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర కార్యాలయం ఏర్పాటు హర్షనీయం అన్నారు. ఐదు దశాబ్దాల కల పసుపు బోర్డు ఏర్పాటు, 30 ఏళ్లుగా దేశంలో ఎక్కడ ఏ బోర్డు ఏర్పాటు చేయలేదని పసుపు బోర్డు ఏర్పాటు తర్వాతనే మరో మూడు బోర్డులను ఏర్పాటు అయ్యాయని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పసుపు బోర్డు కోసం ఏం చేశారో చెప్పాలన్నారు వ్యక్తిగత జీవితం పక్కన పెట్టి ఎంపీ నిజామాబాద్ ఎంపీ అరవింద్ బోర్డు కోసం కృషి చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువల తిరుపతి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి రగిల్లా సత్యనారాయణ,జంబర్తి దివాకర్,కోడిపల్లి గోపాల్ రెడ్డి, ఆముదరాజు, సిరికొండ రాజన్న,సాంబరి కళావతి, దూరిశెట్టి మమత, పట్టణ మండల అధ్యక్షులు జగిత్యాల జిల్లా పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పదవికి రాజీనామా చేసి పార్టీ మారాలి

సూర్య జగిత్యాల ప్రతినిధి



ఒక పార్టీ నుండి ఇంకో పార్టీకి మారా లంటే మొదటి పార్టీ నుండి పొందిన పదవికి రాజీనామా చే యాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పై పరోక్ష విమర్శలు గుప్పి ంచారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో గురువారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేను పార్టీ మారిన వారి గురించి మాట్లాడ టం లేదు చట్టం గురించి చెప్తున్నా అన్నారు. పార్టీ మారడం గురించి నేను తప్పు పట్టడం లేదని నిభందనలు అనుసరించాలి అని సమర్థించుకున్నారు. 2014 లో రికార్డు తీసుకోండి కాలే యాదయ్య పార్టీ మారినప్పుడు పదవికి రాజీనామా చేశారన్నారు. కేశవ రావు పార్టీ మారేటప్పుడు పదవికి రాజీనా మా చేశారు. దానం నాగేందర్ పార్టీ మారి నప్పుడు పదవికి రాజీనామా చేసి పార్టీలో చేరారు అని గుర్తు చేశారు. కేం ద్ర ప్రభుత్వం 60 లక్షలు కుటుంబాలు మాత్రమే రేషన్ కార్డులు మంజూ రు చేస్తే, కాంగ్రెస్ పార్టీ కోటి కుటుంబాలకు రేషన్ కార్డు అందజేస్తుంది అన్నారు. రైతుల పట్ల బీజేపీ ప్రభుత్వం సానుకూలంగా ఉంటే జాతీయ స్థాయిలో రుణమాఫీ చేపట్టాలి అన్నారు. యుపిఏ హయంలో ఏక మొత్తం గా లక్ష రూపాయి మాఫీ చేసినం. బీజేపీ అంబానీ, అదానీ లాంటి వ్యాపార వేత్తలకు రుణాలు మాఫీ చేస్తోంది. రైతులకు మాత్రం రుణ మాఫీ చేయడం లేదు అని విమర్శించారు.

# జిల్లాలో మిషన్ శక్తి కేంద్ర బృందం సందర్శన

**- పలు విభాగాల సేవలపై ప్రశంసం**

సూర్య కరీంనగర్



కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని మిషన్ శక్తి కేంద్ర బృందం గురువారం జిల్లాలో పర్యటించింది. జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని పలు విభాగాల కార్యాలయాలను సందర్శించింది. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ శక్తి పథకం అమలు విధానాన్ని పరిశీలించేందుకు ఈ బృందం కరీంనగర్ జిల్లాకు వచ్చింది. మిషన్ శక్తి పథకంలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన మహిళా సాధికారత కేంద్రం, సఖి వన్ స్టాప్ సెంటర్, శక్తి సదన్, సఖి నివాస్ విభాగాలను బృందం సభ్యులు, ఎన్.ఐ.సి సంయుక్త సంచాలకులు ఇహ జైన్, యంగ్ ప్రొఫెషనల్ రాహుల్ రానా, అంతరిక్ష భరద్వాజ్, మిషన్ శక్తి రాష్ట్ర విభాగం ఇన్చార్జి బ్లెస్సి సందర్శించారు. మిషన్ శక్తి పథకంలో భాగంగా జిల్లాల అమలవుతున్న పలు కార్యక్రమాల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు కేంద్ర బృందానికి వివరించారు. ఆయా విభాగాల్లో వివిధ రకాల సేవలు అందుకున్న వారి వివరాలను సభ్యులు పరిశీలించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో కేంద్ర బృందం సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో మిషన్ శక్తి అమలు తీరు ఆదర్శనీయమని అన్నారు. అధికారులు, సిబ్బందిని అభినందించారు. మిషన్ శక్తి పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను రానున్న రోజుల్లో మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచిం చారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు తమ దృష్టికి తీసుకురావచ్చని, సలహాలు సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. అనంతరం మిషన్ శక్తి కార్యక్రమాలకు సంబంధించిన డాష్ బోర్డును, ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, సి.డబ్ల్యూ.సి చైర్పర్సన్ ధనలక్ష్మి, మహిళా సాధికారిక కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ శ్రీలత, సఖి అడ్మిన్ లక్ష్మి, శక్తి సదన్ సూపరింటెండెంట్ రమాదేవి, డిసిపిఓ పర్వీన్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, పద్మపాని ఎన్జీవో నిర్వాహకులు సత్యనారాయణ రెడ్డి, ప్రకృతి ఎన్జీవో నిర్వాహకులు జయశ్రీ, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ కళా బృందాన్ని పునః ప్రారంభించండి

సూర్య, వీణవంక



కరీంనగర్ పోలీస్ చైతన్య కళా బృందాన్ని 2000 సంవత్సరంలో అప్పటి ఎస్పీలు సురేంద్ర బాబు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ల చొరవతో ఏర్పాటు చేయగా అప్పుడున్న పరిస్థితులకు అనుకూలంగా నక్సలిజంపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు పల్లె పల్లెల్లో పోలీస్ కళాకారుల చేత సమావేశాలు ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలను చైతన్యపరిచే వారని కవి, గాయకులు, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ ముదిరాజ్ జేఏసి చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ పేర్కొన్నారు. గ్రామాలలోని మూఢనమ్మకాలు, తాగుడు, మద్యం, గుడుంబా, వరకట్న నిషేధం, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, భూతగాదాలు, గుట్కా, మట్కా, డ్రగ్స్, మత్తు పానీయాలు, కళాశాలల్లో ర్యాగింగ్ వ్యవస్థపై, అత్యాచారాలు, హత్యలు, ఇలాంటి సామాజిక రుగ్మతలపై పోలీసు కళాకారులు పాటలు రాస్తూ, పాడుతూ గ్రామ గ్రామాలు తిరిగి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యపరిచేవారని తెలిపారు. గత పోలీస్ కమిషనర్ కమలహాసన్ రెడ్డి మానేరు డ్యామ్ పైన లేక్ పోలీసు వారి ఆధ్వర్యంలో డ్యాం పైకి వచ్చే వారి కోసం ప్రతి ఆదివారం రాత్రి 7 గంటల నుండి 10 గంటల వరకు పోలీస్ కళాబృందం వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆహ్లాదపరిచేవారని, సిసి కెమెరాలపై, షీ టీం, ర్యాగింగ్, జూదం ఇలా ఎన్నో సామాజిక రుగ్మతలపై పోలీసు కళాబృందంచే అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరిచారని పేర్కొన్నారు. గత రెండు, మూడు సంవత్సరాలుగా పోలీస్ కళాబృందాన్ని రద్దు చేయగా మండలాలలో, గ్రామాలలో యువతి, యువకులకు అవగాహన లేక మత్తు మందు, డ్రగ్స్, పేకాట హత్యలు, హత్యాచారాలకు పాల్పడుతున్నారని, ఇప్పటికైనా కరీంనగర్ పోలీస్ కమిషనర్ స్పందించి తక్షణమే పోలీస్ కళాబృందాన్ని పునప్రారంభించి గతంలో లాగే గ్రామ గ్రామాలలో పోలీస్ కళాకారులచే అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను సన్మార్గంలో నడిచేందుకు పాటుపడాలని సమ్మన్న ఒక ప్రకటనలో కరీంనగర్ సిపిని కోరారు.

## కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం

సూర్య కరీంనగర్



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ మారుతి నగర్‌లోని రోడ్ల పరిస్థితిని వివరిస్తూ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజపాయికి వినతి పత్రం అందజేయడం జరిగిందని మారుతినగర్ నివాసులు హోమ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి మా కాలనీలోని రోడ్లు అధ్వానంగా మరి అనేక ఇబ్బందులకు గురవుతున్నాము. ఇక వర్షాకాలం వచ్చిందంటే మా కాలనీ ప్రజలు నడవడానికి కూడా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొన్నాయి. ఇది ఇలా ఉంటే 30 రోజుల క్రితం కొత్త నల్ల పైపులైన్ల కోసమని తవ్వి నల్ల కనెక్షన్స్ ఇచ్చి సరిగ్గా పూడ్చకపోవడం వల్ల మా సమస్యలు రెట్టింపు అయ్యాయి. ఒకసారి మీరు మా కాలనీకి వచ్చి మా రోడ్ల పరిస్థితిని గమనించి, కొత్త రోడ్ మంజూరు చేయాల్సిందిగా, అది ఇప్పటికిప్పుడు సాధ్యం కాదనుకుంటే రోడ్లకు మరమ్మత్తులు చేసి, సమస్య పరిష్కరించాల్సిందిగా మున్సిపల్ కమిషనర్‌ని కోరడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ధనపురి సాగర్, తోట అనిల్, దగ్గు మహేందర్ రాకేష్,మహేశ్, రాము, శివ, క్రాంతి, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## తీరనున్న నారాయణపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్వాసితుల కష్టాలు

**- రూ. 43 కోట్లు నిధుల విడుదలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ**
**- చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం**

సూర్య గంగాధర



చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితుల కష్టాలు తీరని ఉన్నాయని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. నీటి పాదాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటంలో భాగంగా రిజర్వాయర్ నివాసుల గురించి వివరించారు. ఈ సందర్భంగా నిర్వాసితులకు 43 కోట్లు నిదుదల చేయడానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. నారాయణపూర్ భూ నిర్వాసితుల కష్టాలను తాను స్వయంగా చూసినట్లు గుర్తు చేశారు. ప్రతిపక్షంలో నారాయణపూర్ రిజర్వాయర్ ను పూర్తి చేసి నిర్వాసితులను ఆదుకోవాలని పోరాటం చేసినట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నారాయణపూర్ నిర్వాసితుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో గ్రామానికి వచ్చిన సందర్భంలో నారాయణపూర్ రిజర్వాయర్ పూర్తి చేస్తామని, నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు రిజర్వాయర్ పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్లను నారాయణపూర్ గ్రామానికి తీసుకువచ్చి, ఇక్కడి నిర్వాసితుల కష్టాలను ప్రత్యక్షంగా చూపించినట్లు తెలిపారు. దీంతో స్పందించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రిజర్వాయర్ను పూర్తి చేయడానికి నిధులు కేటాయిస్తామని ఆనాడు హామీ ఇచ్చినట్లు గుర్తుచేయగా ఇచ్చిన హామీ మేరకు రూ.43 కోట్లు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. సందర్భంగా నారాయణపూర్ నిర్వాసితుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. భూ సేకరణకు రూ. 23 కోట్లు, ప్రాజెక్టు పూర్తికి మరో రూ. 20 కోట్లు కేటాయిస్తామని ఎమ్మెల్యే సత్యంకు హామీ ఇచ్చారన్నారు.

## ఆర్టీసీ జోనల్ హాస్పిటల్లో స్కానింగ్ సేవలు

సూర్య కరీంనగర్



కరీంనగర్ ఆర్టీసీ జోనల్ హాస్పిటల్లో స్కానింగ్ పరీక్షలు ప్రారంభించబడ్డాయి. కన్సల్టింగ్ డాక్టర్ మంగళ, గురు వారాల్లో ఉదయం అందుబాటులో ఉంటారని సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా.ఎవి గిరిసింహారావు తెలిపారు. కరీంనగర్ రీజియన్ ఆర్టీసీ ఉద్యోగులు,కుటుంబీకులు. విశ్రాంత ఉద్యోగులు ఈ సదుపాయం లభించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు.

## దళిత బంధు సాధన సమితి నాయకుల ముందస్తు అరెస్టు

సూర్య, హుజురాబాద్



దళిత బంధు సాధన సమితి నాయకులను గురువారం తెల్లవారు జామున పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో ఉంచారు. దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండా ఉండేందుకుగాను పోలీసులు వారిని అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్లో ఉంచారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. కాగా అకినపల్లి ఆకాష్, శనిగరం రవీందర్, శనిగరం రాజు, శనిగరం సమ్మయ్య, శనిగరం బుచ్చయ్యలను అదుపులోకి తీసుకున్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించారు

సూర్య కొత్తపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరి కొద్ది రోజులలో ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం కానున్నాయి అని అన్ని పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థిని విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా ప్రభుత్వం చూడాలని కోరారు. ఆయన వెంట అనుమల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## రేపు పిల్లలకు స్వర్ణామృత ప్రాసన గుళికల పంపిణీ

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఈనెల 31వ తేదీ శనివారం వికాస తరంగిణి ఆధ్వర్యంలో పిల్లలకు స్వర్ణామృత ప్రాసన గుళికల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వికాస తరంగిణి కమిటి ప్రకటించింది. స్వర్ణామృత ప్రాసన గుళికలు ఉదయం 10 గంటలలోపు ఆరు నెలల పిల్లల నుండి 16 సంవత్సరాల పిల్లలకి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఆయుర్వేదిక గుళికలతో పిల్లల మానసిక సామర్థ్యాలు, జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుందని, రోగనిరోధక శక్తిని పెంచుతుందని వారన్నారు. ఈ కార్యక్రంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరాచార్యులు, వికాస తరంగిణి సభ్యులు యతిపతి అరుణ్ కుమార్, డా. దివిటి అంజనీదేవి, శ్రీనివాస్, శ్రీవాణి, నిరంజన్, శ్రావణ్, కుమారస్వామి, చల్లూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నుండి నిజామాబాద్ మధ్య ఈ-డీలక్స్ బస్సులు ప్రారంభం

**- కరీంనగర్-2 డిపో మేనేజర్ శ్రీనివాస్**

సూర్య కరీంనగర్

కరీంనగర్ నుండి నిజామాబాద్ మధ్య ప్రయాణించే ప్రయాణీకుల సౌకర్యార్థం నుండి 6 ఈ-డీలక్స్ బస్సులను ప్రారంభించటం జరిగిందని కరీంనగర్-2 డిపో మేనేజర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి బస్సులు కరీంనగర్ నుండి ఉదయం04.00 నుండి 06.30 వరకు అలాగే మధ్యాహ్నం 01.00 నుండి 3.30 వరకు, ప్రతి 30 నీ.లకు ఒక బస్సు కలదు. ఇట్టి బస్సులలో 10% రాయితితో పెద్దలకు ఒక్కరికీ రూ.లు 230/, పిల్లలకు రూ.లు 130/- ధర మాత్రమే ఉంటుంది. కావున కరీంనగర్, నిజామాబాద్ మధ్య ప్రయాణించే ప్రయాణీకులు ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకోగలరనీ కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీలో జిల్లా ఫస్ట్

## - జిల్లా కలెక్టర్ కు మంత్రుల అభినందనలు

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీలో రాజన్న సిరిసిల్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా అధికారులను మంత్రులు అభినందించారు. గురువారం కరీంనగర్లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇందిరమ్మ ఇళ్లపై సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి,మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు హాజరై జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు మంజూరు అయిన 7862 ఇండ్లకు గాను 7808 అలాట్మెంట్ ఆర్డర్లు లబ్దిదారులకు అందజేశారు. వేములవాడ నియోజకవర్గంలో ఫేజ్-1,2 లో కలిపి 2575 ఇండ్లు, సిరిసిల్ల



నియోజకవర్గంలో ఫేజ్-1,2 లో కలిపి 3608 ఇండ్లు, చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలంలో ఫేజ్-1,2 లో కలిపి 820 ఇండ్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యంతో కలిసి కత్తి దారులకు ప్రొసీడింగ్ అందజేశారు. మానకొండూర్ నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో ఫేజ్-1లో 42 ఇండ్ల మంజూరు పత్రాలు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి కలెక్టర్ పంపిణీ చేశారు. ఫేజ్- 2లో 763 మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు. ఫేజ్ 1 కింద జిల్లాలో మొత్తం 439 ఇండ్లు మంజూరు చేయగా, 135 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయి. జిల్లాలోని 11 మండలాల్లో మొదలు పెట్టిన మోడల్ హౌస్ లలో బేస్మెంట్ లెవెల్ లో మూడు, రూఫ్ లెవెల్లో రెండు, స్లాబ్ లెవెల్ లో ఆరు ఇండ్లు ఉన్నాయి. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశాన్ని కరీంనగర్ లో గురువారం నిర్వహించగా, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు హాజరై ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేలా విశిష్ట సేవలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను, జిల్లా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.



# పొంచి ఉన్న ప్రమాదం..?

## - పట్టించుకోని విద్యుత్ అధికారులు..?

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామం లో విద్యుత్ స్తంభం నడిరోడ్డుపై ఉండడం ప్రయా ణీకులకు ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉంది. దానిని తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తీసివేయాలని గ్రామ ప్రజలు కోరు తున్నారు. ఇటీవల విద్యుత్ స్తంభం డ్యామేజ్ కావడంతో విద్యుత్ అధికారులు దానికి ఇనుప పట్టీలతో మరమత్తు చేసేట్టారు వచ్చే వర్షా కాలంలో విద్యుత్ స్తంభానికి ప్రమాదం జరిగే సూచనలు ఉన్నందున తక్షణమే సంబంధిత అధికారులు యొక్క విద్యుత్ స్తంభం తీసివేసి కొత్తది వేయాలని గ్రామ ప్రజలు కోరారు.

# నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా

## - బక్రీద్ సందర్భంగా భద్రత పరమైయన ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - క్రైమ్ మీటింగ్ లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య, జగిత్యాల:**

నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేపట్టి జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయా లకు పాల్పడే విక్రయదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులను నమోదుచేయాలని అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అధ్యక్షతన నేరాల సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో డీఎస్పీలు, సి.ఐ లు వివిధ పోలీస్ స్టేషన్ల నుంచి ఎస్ఐలు పాల్గొన్నారు.ఈ యొక్క సమావేశం లో ఎస్పీ ఎస్టీ కేస్ లపై పురోగతి, జిల్లా వ్యాప్తంగా నమోదైన తాజా నేరాల విశ్లేషణ, నేర నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, సీసీటీవీ వ్యవస్థల ప్రాముఖ్యత, వాటి నిర్వహణ,రాత్రి గస్తీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, మహిళల భద్రతపై,రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రగ్స్ అసాంఘిక కార్యకలాపాల పై తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పి అధికారులతో చర్చించడం జరిగింది.ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. గుర్తుతెలియని మృతదేహాలు దొరికినప్పుడు కేసు నమోదు చేయగానే వెంటనే ఫోటోలు సీసీటీఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలని సూచించారు దీని ద్వారా ఎక్కడైనా మిస్సింగ్ పర్సన్ ఉంటే రాష్ట్రవ్యాప్తంగా గుర్తించి మిస్సింగ్ కేసులను ఛేదించవచ్చని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహిం



చాలని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో, గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహించాలని అన్నారు. రాబోవు బక్రీద్ సందర్భంగా జిల్లా లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా , గోవుల అక్రమ రవాణా, గోవధను నివారించే దుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సంతలో కొనుగోలు చేసిన పశు వులకు, సంబంధిత పశు వైద్యాధికారిచే ఆరోగ్య, రవాణాకు అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. గోవుల రవాణా జరిగే ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఉంచాలని అక్రమంగా గోవులను రవాణా చేస్తున్నారనే సాకుతో బృందా లుగా ఏర్పడి అల్లర్లకు కారణమయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయాలకు పాల్పడే విక్రయదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులను నమోదుచేయాలని అధికారులను ఆదేశించారు.గతంలో నకిలీ విత్త నాల ను అమ్ముతూ పట్టుబడ్డ వారి వివరాలను సేకరించాలని సూచించారు. ముఖ్యంగా గోదావరి నది పరివాహక రైతులకు నకిలీ పత్తి విత్తనాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. నకిలీ విత్తనాల నివారణ కోసం స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యొక్క టీం జిల్లాలో వ్యవసాయ అధికారులను సహాయంతో అన్ని ఎరువుల దుకాణంలో తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లోకి వచ్చి ఎవరైనా విత్తనాలు అమ్మితే కొనుగోలు చేయ వద్దని వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లకు/వ్యవసాయ అధికారుల కు తెలపాలని లేదా డయల్ 100 కాల్ చేసి తెలిపినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు తిరుపతి నాయక్ ,శ్రీనివాస్ లతో ప్రత్యేక అవగాహన కార్యక్రమని ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలను అరికట్టడానికి, వాటిని గుర్తించడానికి తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రశాంతంగా జరగడం లో, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను , సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ యొక్క సమావేశంలో అదనపు ఎస్పి భీమ్ రావు, డిఎస్పిలు వెంకట రమణ, రఘు చందర్, రాములు, రంగారెడ్డి, డి సి ఆర్ బి, ఎస్ బి, ఐటీ కోర్, సి సి ఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్అలీఖాన్,రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇనస్పెక్టర్ వేణు, సి.ఐ లు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి, రవి, అనిల్ కుమార్, కృష్ణ రెడ్డి, సురేష్ , ఎస్.ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, మల్యాల**


అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో గురువారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి ఇందిరమ్మ ఇళ్ల 303 మంది లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఒక్కలబ్దిదారులకు ఇళ్లు మంజూరు కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మండలంలోని409 మందికి ఇళ్లు మంజూరయ్యాయని అన్నారు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణం పనులు 30 రోజుల లో గా తప్పనిసరిగా ప్రారంభించాలని అన్నారు మూడు నెలల వ్యవధిలో నిర్మాణం పనులు పూర్తి చేసుకోవాలి సూచించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత తాహసిల్దార్ వసంత ఎంపీడీవో స్వాతి మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ మల్యాల తక్కలపల్లి సింగల్ విండో చైర్మన్ లు ముత్యాల రామలిం గారెడ్డి తొట్ల చంద్రశేఖర్ కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనందరెడ్డి దారం ఆదిరెడ్డి వెల్మ లక్ష్మారెడ్డి శనిగరపు తిరుపతి నేరెళ్ల సతీష్ రెడ్డి దిండు ప్రవీణ్ కుమార్ ముత్యాల నరసింహారెడ్డి మ్యాక లక్ష్మణ్ గడికొప్పుల రమేష్ శ్రీ కోట శ్రీకాంత్ దూడం రామాంజనేయులు ముప్పారపు సాగర్ కటకం వినయ్ సుల్తాన్ సుదర్శన్ గుర్రం వెంకన్న గౌడ్ బివి రమణ తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పూడ్చేది ఎప్పుడో రోడ్లు వేసేది ఎప్పుడో

## - ప్రధాన రహదారి పై గుంతలతో ప్రయాణికుల నరకయాతన

**సూర్య,మంథని రూరల్**

పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని చిన్నఓదాల, గోపాల్ పూర్ నుండి మంథని వరకు ప్రధాన రహదారి పై గుంతలుగా ఏర్పడి రోడ్డు పాడైపోయి ఉండడంతో గత 3 సంవత్సరాల నుండి వాహనదారులు,ప్రయాణికులు,గర్భిణీ స్త్రీలు,వృద్ధులు నరకయాతనకు గురైపోతున్నారు.మంథని నుండి ఆ రెండు గ్రామాల కు అంబులెన్స్ వచ్చేలోపే ప్రాణం ఉంటుందో పోతుందో అని ప్రజలు బిక్కు బిక్కు మంటున్నారు.చిన్నఓదాల నుండి మంథని వరకు రోడ్డు గుంతలుగా ఏర్పడడంతో ఆటోలు, బైకులు, కార్లు,ప్రయాణీకులు ముత్తారం మండలంలోని జిల్లెల్లపల్లి,ఖమ్మంపల్లి మీదుగా ప్రతిరోజూ తిరిగి పోతున్నారు.రోడ్లు వేసేది ఎప్పుడో గుంతలు పూడ్చేది ఎప్పుడో అని ప్రజలు తమలోని తాము అనుకుంటూ ఇబ్బంది పడుతున్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ నాయకులు స్పందించి చిన్నఓదాల నుండి మంథని వరకు వెంటనే రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని రెండు గ్రామాల ప్రజలు,ప్రయాణీకులు కోరుతున్నారు.



# రాజన్న ఆలయ అభివృద్ధికి వ్యతిరేకం కాదు

**- రాజన్న ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ**

**సూర్య,వేములవాడ**



వేములవాడ పట్టణంలోని బీమేశ్వర గెస్ట్ హౌస్ లో గురువారం రాజన్న ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధి గురించి చర్చిస్తామని రాజన్న పరిరక్షణ సమితితో మాట్లాడడం, మరోవైపు దేవస్థానం ఈవో ద్వారా కెవిట్ నోటీస్ ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. దేవాలయ అభివృద్ధిని అడ్డుకుంటున్నామని అనడం అవివేకం అని, దేవాలయం అభివృద్ధికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఎలాంటి ప్లాన్ లేకుండానే ఆలయాన్ని మూసివేస్తామని అనడం సమంజసం కాదని నిలదీశారు. అభివృద్ధిని అడ్డుకుంటామని ముందుగానే కోర్టు ద్వారా కెవిట్ నోటీసు ఎలా ఇస్తారని, దేవాలయ అభివృద్ధి ఏ డిపార్ట్మెంట్ చేస్తుందో వెల్లడించాలన్నారు. ఇప్పటికైనా ఫైనల్ ప్లాన్ ను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. దేవాలయంలో జరిగిన అన్ని ధర్మశాలలకు ఏలాంటి పర్మిషన్ లేదని, అన్ని నిర్మాణాలపై కోర్టుకు వెళ్తామని, అభివృద్ధిలో భాగంగా దేవాలయం లోపల దేవత విగ్రహాలను ముట్టుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## మానసిక వేదనతోనే పంచాయతీ కార్యదర్శి మృతి

**- రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు బలరాం**

**సూర్య జిగిత్యాల ప్రతినిధి**



మంచిర్యాల జిల్లా ఇంధ న్పల్లి గ్రామపంచాయతీలో కార్యదర్శిగా పనిచేస్తున్న ఎర్రోజు చంద్రమౌళి పని ఒత్తిడి, మానసిక వేదన, ఆర్థిక ఇబ్బందులతోనే గుండెపోటుతో మృతి చెందాడని రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు బలరాం ఆరోపించారు. మంచిర్యాల జిల్లాలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న జగిత్యాల పట్టణానికి చెందిన చంద్రమౌళి బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలు గురువారం నిర్వహించగా పంచాయతీ కార్యదర్శుల సంఘం సభ్యులు, టీఎన్జీవో, టీజీవో, ఇతర ఉద్యోగ సంఘాల నాయకులు అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా జగిత్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బలరాం మాట్లాడుతూ రాష్ట్రంలో సర్పంచ్ ల పదవీకాలం ముగిసినప్పటి నుండి పంచాయతీ కార్యదర్శులు రాత్రనకా.. పగలనకా కష్టపడుతూ గ్రామాలలో పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నుండి బడ్జెట్ రాకపోయినా గ్రామ పంచాయతీల లో త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వము నుండి ఒత్తిడి వస్తుండడంతో స్వంతంగా డబ్బులు ఖర్చు చేసి బిల్లుల కోసం నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందని, గ్రాంట్ ఉన్నప్పటికీ ఆ బిల్లులు మంజూరు కాక పంచాయతీ కార్యదర్శులు ఎన్నో ఇబ్బందులు పడుతు న్నారని ఆరోపించారు. గుండెపోటుతో మృతి చెందిన చంద్రమౌళికి ప్రభుత్వం నుండి దాదాపు నాలుగు లక్షల రూపాయలు బిల్లులు రావాల్సి ఉందని, ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి, యూనియన్ నాయకుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోవడంతో చాలా రోజుల నుండి మానసిక వేదన అనుభవిస్తున్నాడన్నారు. ఓవైపు పని ఒత్తిడి, మరో వైపు ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదన తో చంద్రమౌళి మృతి చెందాడని అన్నారు. చంద్రమౌళి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లోఉన్న గ్రామ పంచాయతీ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు పూదరి నరేందర్, బాబురావు, శ్రవణ్ కుమార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి రవిబాబు, టీఎన్జీవో జగిత్యాల అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు రామ్ కిషన్ రావు, నయీమ్ సిద్దిపేట జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మురళి ,సంతోష్ నాయకులు శ్రీనివాస్ నాయక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గంప వజ్రమ్మ విద్య పురస్కారం సర్టిఫికెట్ అందుకున్న గంగాధర శివాణి

**సూర్య బోయినపల్లి..**



మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 559 మార్కులు సాధించి మండల టాపర్ నిలిచిన గంగాధర శివాణిని వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ లో ఘనంగా సన్మానించి గంప వజ్రమ్మ విద్య పురస్కారం సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ ఫౌండేషన్ అధ్యక్షులు , కార్యదర్శి గంప వెంకట్, డాక్టర్ ఏ సతీష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్, ఆంగ్ల ఉపాధ్యాయుడు కట్ట వెంకట హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం**

**సూర్య గంభీరావుపేట**



ఎమ్మెల్యే గడ్డం వివేక్ కు మంత్రి పదవి ఇవ్వాలని మాల మహానాడు సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. త్వరలో చేపట్టబోయే తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో గడ్డం వివేక్ కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలన్నారు. దివంగత నేత గడ్డం వెంకటస్వామి కుమారుడు ఎమ్మెల్యే వివేక్ కు మంత్రి పదవి ఇస్తే దళిత సామాజిక వర్గానికి ఎంతో మేలు చేసినట్లు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దోసల చంద్రం విజ్ఞప్తి చేశారు.

## మున్నూరు కాపు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**సూర్య,వేములవాడ**




వేములవాడ మున్నూరు కాపు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం గురువారం రోజున కాపు సంఘం భవనంలో చేశారు. అధ్యక్షులు కోయినేని బాలయ్య, ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్ లు నూతన బాధ్యతలు చేపట్టిన వారిని కండువాతో సత్కరించారు. నూతన కార్యవర్గం వారి వివరాలు ఇలా ఉన్నాయి. గౌరవ అధ్యక్షులుగా నామాల పోచెట్టి, బింగి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మఱ్రిపెల్లి మల్లేశం, ఉప్పుల దేవరాజు, వరి లక్ష్మి నారాయణ, నామాల శేఖర్, ఆకుల శ్రీనివాస్, కూరగాయల శంకర్, కోశాధికారిగా రామతీర్థం వెంకటేష్, సంయుక్త కార్యదర్శి గా జయరపు శ్రీధర్, కార్యదర్శులుగా చిలుక దేవరాజు, ఇప్పపుల వినోద్, బుట్టి రమేష్, రైకనపట అంజయ్య, జాయింట్ కార్యదర్శి గా బోనాల శివ, మీడియా కన్వీనర్ గా తొగరి కరుణాకర్, ముఖ్య సలహా దారులుగా చిలుక రమేష్, వరాల దేవయ్య, నామాల లక్ష్మిరాజాం, నామాల రాజేశం, రామతీర్థం రాజు, బింగి మహేష్, కోయినేని శ్రీనివాస్, కొల రామ్మూర్తి లను నియమించారు. ఈ సందర్భంగా వారితో ప్రమాణ స్వీకారం చేపించారు. కుల అభివృద్ధి లక్ష్యమే ధ్యేయంగా పాటుపడాలని పిలుపునిచ్చారు.

## యోగాపై అవగాహన కార్యక్రమం

**సూర్య సిరిసిల్ల టౌన్**




అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సిరిసిల్ల పట్టణం లోని 14వ వార్డు శాంతి నగర్ లో యోగ కార్యక్రమాన్ని జిల్లా ఆయుష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.జిల్లా ఆయుష్ ప్రోగ్రాం అధికారి తిరుపతి యోగ ప్రచారంలో భాగంగా పిల్లలకి,సీనియర్ సిటిజన్స్ కి యోగా చేస్తూ వాటి ప్రయోజనాల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శాంతినగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు రవీందర్, ఏఎన్ఎంలు,సిరిసిల్ల యునాని డిస్పెన్సరీ యోగ శిక్షకులు బి.శ్రీనివాస్,టీ.స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- టిపిటిఎఫ్ పతాక ఆవిష్కరణ**

**సూర్య కరీంనగర్**



స్థానిక టిపిటిఎఫ్ కరీంనగర్ కార్యాలయ ఆవరణలో కరీంనగర్ టిపిటిఎఫ్ బృందం టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జంకె రామచంద్రారెడ్డి టిపిటిఎఫ్ పతాకావిష్కరణ చేశారు. తదనంతరం టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంకె రామచంద్రారెడ్డి, వేల్పుల బాలయ్యలు మాట్లాడుతూ టి పి టి ఎఫ్ సంస్థ ఉపాధ్యాయ సంఘసేవలే కాకుండా విద్యార్థుల, విద్యారంగ అభివృద్ధికి కృషి చేసే ఆశయం కలిగిన గొప్ప సంస్థ అని పేర్కొన్నారు.ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ కార్యకర్త కోల రాజమల్లు మాట్లాడుతూ టీపీటీఎఫ్ విద్యారంగానికే కాక, సామాజికంగా చైతన్య పరిచేటటువంటి ఉద్యమాల పట్ల, రైతుల శ్రామిక వర్గాల పట్ల కృషి చేసే ఒక సామాజిక దృక్పథం కలిగిన గొప్ప ఉపాధ్యాయ సంస్థ అని ఆ దిశలో కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర కౌన్సిలర్స్ కొలుగూరి కిషన్ రావు, అర్కాల శ్రీనివాస్, కోట రామస్వామిలు మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యల పట్ల నిరంతర రాజీలేని పోరాటం చేస్తున్న సంస్థ టిపిటిఎఫ్ అని అట్టి సంస్థ ఆశయ సాధనలో తామెప్పుడు కృషి చేస్తామని తెలుపుతూ టి పి టి ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ టిపిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంకె రామచంద్ర రెడ్డి, వేల్పుల బాలయ్యలు, రాష్ట్ర కౌన్సిలర్స్ కొలుగూరి కిషన్ రావు, అర్కాల శ్రీనివాస్, కోట రామస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు వి.శ్రీధర్ , జిల్లా కార్యదర్శి నాగుల శ్రీనివాస్, ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ నాయకులు కోల రాజమల్లు, సీనియర్ కార్యకర్త నేదునూరి కనకయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దుబ్బాసి హరీష్ చందు ని సన్మానించిన పురమల్ల శ్రీనివాస్

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ అంబేద్కర్ యువ జన సంఘం కరీంనగర్ నియోజకవర్గ నూతన అధ్యక్షుడిగా చర్లభూత్కూర్ గ్రామానికి చెందిన దుబ్బాసి హరీష్ చందు నియామకమైన సందర్భంగా పురమల్ల శ్రీనివాస్ గురువారం అయన కార్యాలయం లో శాలువాతో సత్కారించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పురమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నిత్యం సమాజ సేవకి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ కరీంనగర్ రూరల్ మండలం లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న యువ నాయకుడు, ఆప్తుడు దుబ్బాసి హరీష్ చందు అధ్యక్షుడిగా ఎన్నికవడం తనకేంతో సంతోషానిచ్చిందని భవిష్యత్తు లో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్రం కట్టుబడి ఉంది

**- బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

**సూర్య కరీంనగర్**



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతుల సంక్షేమం , అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తుందని , ఆ దిశలోనే 2014 నుండి పంటల మద్దతు ధరను గణనీయంగా పెంచుకుంటూ వస్తుందని, ప్రస్తుత ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంచుతూ కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకోవడం , రైతుల పెట్టుబడిపై 50శాతం లాభం ఉండేలా ధరలు పెంచడం రైతులకు గుడ్ న్యూస్ లాంటిదని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంపు కోసం రూ.2.70 లక్షల కోట్లు కేటాయించిందని , క్వింటా వరి మద్దతు ధర రూ.69కి పెంచిరూ.2,369గా నిర్ణయించిందని తెలిపారు.2025-26 ఖరీఫ్ సీజన్ కోసం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచుతూ (ఎమ్ ఎస్ పి) కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకొని ఆమోదం తెలియజేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.వరి సాధారణ, గ్రేడ్ ఏకి క్వింటా రూ.69 పెంపుతో పాటు జొన్నలు క్వింటా రూ. 328 ,సజ్జలు క్వింటా రూ.150, రాగులు క్వింటా రూ.596 మొక్కజొన్న క్వింటా రూ.175 ,కందిపప్పు క్వింటా రూ.450 పెసర్లు క్వింటా రూ.86 ,మినుములు క్వింటా రూ.400 ,వేరుసెనగ క్వింటా రూ.480 పొద్దుతిరుగు క్వింటా రూ.441 ,సోయాబీన్ క్వింటా రూ.436 ,కుసుములు క్వింటా రూ.579 ,ఒలిసెలు క్వింటా రూ.820 ,పత్తి క్వింటా రూ.589 లతో మద్దతు ధర పెరుగుదల జరిగిందన్నారు. సగటు ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రెట్లు మద్దతు ధర పెంపు జరిగిందని పేర్కొన్నారు.

# చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పెండెం సర్వేశం

**సూర్య జమ్మికుంట**

హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సమావేశంలో జమ్మికుంట మునిసిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన పెండెం సర్వేశం రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా సర్వేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేనేత పరిశ్రమ తీవ్రమైన సంక్షోభంలో ఉండి కార్మికులు పనులు లేక ఆర్థిక ఇబ్బందులతో అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేతన్నలను చిన్నచూపుచూస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పెట్టి చేనేత పరిశ్రమను దెబ్బ తీసిందని ఇప్పటికైనా జిఎస్టి తొలగించాలని, రద్దు చేసిన చేనేత పథకాలను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు జరపాలని సహకార సంఘాల రుణాలతో సహా నేతన్నల కు అన్ని



రకాల రుణాలను మాఫీ చేయాలని, సహకార సంఘాలకు,టెస్కోకు ఎన్నికలు నిర్వహించలని కోరారు. పెద్దమొత్తంలో నిధులు కేటాయించి చేనేత కార్మికులకు చేతినిండా పనులు కలిగించి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లభించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు ఇల్లు నిర్మించుకోవడానికి రూ.6 లక్షలు ఇవ్వాలని, కార్మికులకు నెలకు రూ. 5000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత సమస్యల పరిష్కారానికి రానున్న కాలంలో కార్మికులను చైతన్య పరిచి ఉద్యమాలు చేస్తామని చెప్పుకొచ్చారు. తను ఎన్నికకు సహకరించిన సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనరసయ్య లతో పాటు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు జమ్మికుంట మండల చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు మాటేటి సమ్మయ్య, నాయకులు బొమ్మకంటి మహేంద్ర చారి, ఈవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టీజేఎఫ్ రజతోత్సవ సభకు తరలిరండి

**- టియూడబ్ల్యూజే (హెచ్ 143) జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహ్మద్ రఫీ**

**సూర్య, వేములవాడ**



తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీజేఎఫ్ వ్యవస్థాపకులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో ఈ నెల 31 శనివారం రోజున హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభనకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి జిల్లా నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని టియూడబ్ల్యూజే (హెచ్ 143) జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహ్మద్ రఫీక్ పిలుపునిచ్చారు. వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆనాటి సీనియర్ పాత్రికేయులు అల్లం నారాయణ నాయకత్వంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఏర్పాటు చేసుకొని జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం ఆనాడు ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25వ వసంతం లోకి అడుగుపెట్టిన సందర్భంగా అల్లం నారాయణ నాయకత్వంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సభను హైదరాబాద్ జల విహార్ ఆడిటోరియంలో మే 31న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నారని, ఈ సభను విజయవంతం చేయడానికి జిల్లా నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు కదలి రావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆయాచితుల జితేందర్, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, జిల్లా రమేష్, దేవరాజ్, ప్రచార కార్యదర్శి షేక్ రియాజ్, కోడం గంగాధర్, హరీష్, విష్ణు, రాజేందర్, చౌటుపల్లి వెంకటేష్, దెబ్బేటి ప్రవీణ్, ఆసిమొద్దీన్, సంతోష్ అజారుద్దీన్, ఇమ్రాన్, ఫహద్ పాషా, సల్మాన్, శ్యామ్, షోయబ్ లతోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### కీటకనాశిని వాలెక్సియో, శిలీంద్రనాశినిని

# మిబెల్యా ప్రారంభించిన బీఏఎస్ఎఫ్ ఇండియా

**సూర్య కరీంనగర్**




బిఏఎస్ఎఫ్ రెండు వినూత్న ఉత్పాదనలను మార్కెట్లోకి తీసుకొచ్చిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలెక్సియో, మిబెల్యా, భారతీయ వరి రైతులకు మెరుగైన, అత్యధిక నాణ్యమైన దిగుబడులు సాధించడానికి ఇవి సహాయపడతాయన్నారు. బిఏఎస్ఎఫ్ వారి వినూత్నమైన ఆధునిక కెమిస్ట్రీ అయిన వాలెక్సియా కీటకనాశనిని ప్రపంచంలోనే మొట్టమొదటగా భారతీయ వరి రైతులకు అందిస్తున్నారన్నారు. ప్రెక్సియో యాక్టివ్ తో శక్తివంతమైన కీటక నాశిని వరిలో దోమపోటును నియంత్రిస్తుందన్నారు. మిబెల్యా శిలీంద్రనాశిని భారతదేశంలో మొదటగా ప్రారంభించబడుతున్న రెవిసోల్ కెమిస్ట్రీ, ఇది తన యొక్క అనుకూలమైన రెగ్యులేటరి ప్రొఫైల్ ,సెలెక్టివిటిని తెగుళ్ళ నుంచి వరి పంటను రక్షిస్తుంది. వీటిని ప్రారంభించడం ద్వారా విశ్వ వ్యూహంలో భాగంగా వరి పంటపట్ల తనకు గల నిబద్ధతను బిఏఎస్ఎఫ్ చాటుకుంటోంది. వరి రైతులకు సమగ్ర పరిష్కారాల పోర్టుఫోలియోను అందిస్తోందన్నారు. హైదరాబాద్, ఇండియా బిఏఎస్ఎఫ్ ఇండియా తన ఆధునిక గ్లోబల్ పంటరక్షణ పరిష్కారాల్లో రెండు రకాలు అయిన వాలెక్సియా కీటకనాశినిని, మిబెల్యా శిలీంద్రనాశినిని ప్రారంభించింది. భారతదేశంలో అత్యంత ముఖ్య ఆహార పంట అయిన వరి పంటకు ఇవి సేవలంది స్తాయి. ఈ రెండు వినూత్న పరిష్కారాలను ప్రవేశపెట్టడం భారతదేశపు జాతీయ ఆహార భద్రత ఎజెండాకు సహాయపడుతుంది. వరి పంటకు తీవ్ర నష్టం కలిగించే కీటకాలైన దోమ పోటును అదుపుచేయడం, పొడ తెగులు లాంటి తెగుళ్ళను నియంత్రించడం ద్వారా వరి రైతులు తమ పంట దిగుబడులను పెంచుకోవడానికి ఈ పరిష్కారాలు సహాయపడతాయి.

## కాంట్రాక్టు ఉద్యోగులకు షెడ్యూల్ ప్రకారంగా ట్రైనింగ్ నిర్వహించాలి

**- డైరెక్టర్ (పి అండ్ పి, పా) కొప్పుల వెంకటేశ్వర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కాంట్రాక్టు ఉద్యోగులకు షెడ్యూల్ ప్రకారంగా ట్రైనింగ్ నిర్వహించాలని డైరెక్టర్(పి అండ్ పి, పా) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా లో హెచ్ ఆర్ డి జిఎం గుంజపడుగు రఘుపతి అధ్యక్షతన అన్ని ఏరియాల ట్రైనింగ్ మేనేజర్‌లు(ఎంవీటిసి, టీటీసీ, నిమ్, ఉంటి) తో త్రైమాసిక హెచ్ ఆర్ డి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్‌కు డైరెక్టర్(పిఅండ్ పి, పా) కొప్పుల వెంకటేశ్వర్లు, సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్ ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. టెక్నాలజీ పై స్కిల్ డెవలప్మెంట్ కొరకు టీటీసీలో ట్రైనింగ్ నిర్వహించాలని, అదే విధంగా టీటీసీలో ఈపి ఆపరేటర్‌లకు ట్రైనింగ్ నిర్వహించాలని, ఇతరత్ర ట్రైనింగ్‌లు కూడా నిర్వ హించాలని తెలిపారు. అనంతరం ఈ నెల 31వ తేదిన పదవీ విరమణ పొందనున్న హెచ్ ఆర్ డి జిఎం గుంజపడుగు రఘుపతి ని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో ఎజిఎం (ఈఅండ్ఎం) కె.రామమోహన్, డిజిఎం(పి) కె.నారాయణరావు, డిజిఎం ఎండి.జాఫర్, ఇతర హెచ్ ఆర్ డి సిబ్బంది పాల్గొన్నారు.

## మందకృష్ణకు స్వాగతం కోసం తరలిరండి

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 31న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ వరంగల్‌కి వస్తున్నందున ఆయనకు స్వాగతం చెప్పడానికి భారీగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం అన్నారు. గురువారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ మాదిగల ప్రయోజనం కోసం మందకృష్ణ చేసిన త్యాగం గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మారెపల్లి శ్రీనివాస్, కలవల మల్లయ్య, ప్రభాకర్, రాజ్ కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండ లం ఇప్పలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వ ర్యంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు గురువారం ఇంది రమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రెటరీ రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొడుగు మల్లేష్, ఫిషర్ మెన్, కాంగ్రెస్ వీణవంక మండల చైర్మన్ ఎలవేని సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన స్మారక క్రికెట్ టోర్నమెంట్

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలో చందుపట్ల వెంకటేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా హుజురాబాద్ ఎస్ఐ ఎస్కె యూనస్ అహ్మద్ అలీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో పాల్గొని విజయం సాధించిన విజేతలకు, క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ నిర్వహణ కర్త, తెలంగాణ బిసి సిటిజన్ ఫోరం రాష్ట్ర నాయకులు చందుపట్ల జనార్ధన్, మాజీ సర్పంచ్ చందుపట్ల పరందాములు, మాజీ ఉప సర్పంచులు చెన్నోజు భద్రయ్య, సందుపట్ల రాజేందర్, రాజమౌళి, సురేందర్, శ్రీనివాస్, పరమేశ్వర్, రమేష్, కిరణ్, రాజిరెడ్డి, శ్రీనివాస్, సారయ్య, రాజు, సమ్మయ్య, వెంకటేష్, టీమ్స్ కెప్టెన్లు రాజు, ప్రశాంత్, అంజి, తమ్మ ప్రదీప్, రాచర్ల సుమన్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మాజీ ఎంపీపీ నివాసంలో వికసించిన అరుదైన పుష్పాలు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ నివాసంలో మే నెలలో పూసే అరుదైన పుష్పాలు ప్రతిసారి మే నెలలో రెండు వికసించగా ఈసారి మాత్రం అరుదుగా ఐదు పువ్వులు వికసించాయి దీనిపై మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మాట్లాడుతూ ఇది ఒక అరుదైన దృశ్యం అని తెలిపారు.

# మెగా ఉచిత రక్త పరీక్షల శిబిరం

**- ఈనెల 20 నుండి మే 31 వరకు 12 రోజులపాటు - డాక్టర్ వీరభద్ర స్వామి (జనరల్ ఫిజిషియన్) గారి ఆధ్వర్యంలో**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో పట్టణంలోని స్థానిక గోదాన్ రోడ్ లో గల పాత గిరెడ్డి హాస్పిటల్ బిల్డింగ్ యందు మోక్ష హాస్పిటల్ ప్రారంభించినట్లు డాక్టర్ వీరభద్రస్వామి తెలిపారు. ఆస్పత్రి ప్రారంభ సందర్భంగా ఈనెల 20 నుండి మే 31 వరకు ఉచితంగా రక్త పరీక్షలతోపాటు ఈసీజీ పరీక్ష కూడా ఉచితంగా చేస్తున్నట్లు హాస్పిటల్ వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా కామారెడ్డిలో పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన వైద్య సేవల కొరకు అధునాతన సౌకర్యాలతో ఈ ఆస్పత్రి ప్రారంభించడం జరిగిందని ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ భోగి రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆసుపత్రిలో 6 సంవత్సరాల అనుభవం కల్గిన



డాక్టర్ 24 గంటలు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఇంతటి సాహసం ఏ ఆసుపత్రి వాళ్ళు కూడా ఇప్పటి వరకు చేయలేరని పేదలకు అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేయడం అంటే గొప్ప విషయం ఎల్లవేళలా డాక్టర్ అందుబాటులో ఉండి పేద ప్రజల వైద్య పరీక్షల కొరకు అందుబాటులో ఉండి పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సేవలు చేస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు. కామారెడ్డి జిల్లాలోని మోక్ష ఆసుపత్రి సేవలు మరువలేనివని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మోక్ష ఆసుపత్రి ఆధ్వర్యంలో మున్ముందు ఇంకా ఎన్నో రకాల మెడికల్ క్యాంపులు తోపాటు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. మరియు మొట్టమొదటి సారిగా 100% క్వాలిటీ మెడిసిన్స్ మాత్రమే అడ్వైస్ చేస్తున్నారు ప్రజలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించిన అనంతరమే రిపోర్టుల ఆధారంగా వారికి మెడిటేషన్ అడ్వైస్ చేస్తారని డాక్టర్ వీరభద్ర స్వామి తెలిపారు. ఈ ఉచిత క్యాంపులో డాక్టర్ తో పాటు ఆసుపత్రి సిబ్బంది మేనేజ్మెంట్ తదితరులు 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజాసేవలో పాల్గొంటున్నారు

# జూలపల్లి లో డీ. ఎల్. పీ. వో ఆకస్మిక తనిఖీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో గురువారం మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మర సతీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ రికార్డులను, పారిశుద్ధ్య పనులను పరిశీలించి, గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదు అని హెచ్చరించడం జరిగింది. వర్షాకాల దృష్ట్యా సీషనల్ వ్యాధుల ప్రబలకు ఒడా పారిశుద్ధ్య పనులను నిరంతరం సక్రమంగా చేయవలెనని, గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ సిబ్బందికి ఆదేశించనైనది. గ్రామంలో నిరంతరం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటా చెత్త సేకరణ జరిపి సెగ్రిగేషన్ షెడ్ లో తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి నాణ్యమైన




సేంద్రియ ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శికి మల్టిపర్పస్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. వైకుంఠధామం, నర్సరీని సందర్శించి వాటరింగ్ సక్రమంగా చేయుట, నీటి ఎద్దడి లేకుండా చూడవలసిందిగా ఆదేశించారు. జూలపల్లి పంచాయతీ సమీపంలోని మంచి నీటి వాటర్ ట్యాంకును పరిశీలించి, ట్యాంకును ఎప్పటికప్పుడూ శుభ్రపరచి క్లోరినేషన్ చేయవలసినదిగా ఆదేశించినారు. ఎస్ బిఏంలో భాగంగా జూలపల్లి గ్రామంలో ప్రతి రోజు 20 మందికి తగ్గకుండా గ్రామ వాసులు ఎస్ బిఏం- అకాడమిక్ ట్రైనింగ్ ద్వారా సర్టిఫికెట్ పొందవలెనని పంచాయతీ కార్యదర్శి కి ఆదేశించనైనది. తదుపరి సింగరేణి సంస్థ నుంచి జూలపల్లి గ్రామ పంచాయతీకి రావలసిన ఇంటి పన్నులను సత్వరమే సింగరేణి అధికారులను పంచాయతీ కార్యదర్శి సంప్రదించి త్వరగా వసూలు చేయవలసిందిగా ఆదేశించనైనది. వారి వెంట పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్, గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారులకు గణ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లా నందన గార్డెన్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ నేతృత్వంలో పెద్దపల్లి జిల్లా ఉద్యమకారులకు ఘన సన్మానం జరిగింది. అందులో భాగంగానే తెలంగాణ తొలి మలి చివరి దశ ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజశేం ముదిరాజ్, రామగిరి మండల అధ్యక్షురాలు నూనె మల్లేశ్వరికి శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ జెడ్పిటిసి అభ్యర్థులు గోపగాని సారయ్య గౌడ్, నల్ల మనోహర్ రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు దొబ్బెద చంద్రకళ, కొండ స్వామి, పాటల సురేందర్ రెడ్డి, దామ సదయ్య, కందుల సదాశివ్, బింగి రాజు, మంథని విజయకుమార్, గోగుల రాజిరెడ్డి, మంద భాస్కర్, బి.శంకర్, ఆర్టికేటి అనంతరెడ్డి, వేల్పుల గట్టయ్య, కే.శ్రీనివాస్, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## ఎన్ టి రామారావు కు భారతరత్న బిరుదును కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలి

**- కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ , అధ్యక్షులు మానుక ప్రవీణ్ డిమాండ్**

**సూర్య కోరుట్ల రూరల్**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాయాలయంలో లయంలో మాజీ ముఖ్యమంత్రి కీర్తి శేషులు నందమూరి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఎన్టీఆర్ అమర్హై అంటూ ఎన్టీఆర్కు నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మానిక ప్రవీణ్ మాట్లాడుతూ, నందమూరి తారక రామారావుకు భారతరత్న బిరుదును వెంటనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేస్తూ ,అలాగే తెలుగుదేశం జెండా ఎగరవేసి, కేక్ కట్ చేస్తూ, ఆయన మాట్లాడుతూ రామారావు ఒక వ్యక్తి కాదు ఒక శక్తి అని, కేవలం పార్టీ స్థాపించి 9 నెలల వ్యవధిలోనే అధికారం చేపట్టి చరిత్ర సృష్టించిన మహానుభావుడని, ఇటు చలన చిత్ర చరిత్రలో ఎన్నో పాత్రలు పోషించి ముఖ్యంగా కృష్ణుడు, దుర్యోధనుడు ,రాముడు, పాత్రలకు జీవం పోసిన ఎన్టీఆర్ అని అలాగే ప్రపంచంలో చరిత్ర సృష్టించారు, రెండు రూపాయలకే కిలో బియ్యం, జనత వస్త్రాలు, పక్కా గృహ నిర్మాణ పథకం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ,మండలిక వ్యవస్థ, దళితులకు మహిళలకు రాజకీయంలో రిజర్వేషన్ కల్పించి, తెలుగు గంగ పథకం, ఇలాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో చేపట్టి అలాగే కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టి ఒక చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్ కు కేంద్రం వెంటనే భారతరత్న బిరుదును ప్రకటించాలని ప్రవీణ్ డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు కటకం మహదేవ్, ఎండి రఫీ దిన్, బాలే మారుతి, ఏనుగందుల శ్రీనివాస్, పాతర్ల విజయకుమార్, అంజయ్య, ఎండి ఆసిఫ్, సుల్తాన్, మచ్చ లక్ష్మీపతి, తెడ్డు రాజం, రాజ గంగారాం ,రమేష్, తెలుగు మహిళలు కే దివ్య, జ్యోతి ,పద్మ, మాలశ్రీ, శాంత, అంజలి ,విజయ, కళ్యాణి, సోని ,రాణి ,పద్మ ,రాజమణి, చంద్రకళ ,లీల ,రాధా తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ లో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ హుజురాబాద్ ఏసిపి వి. మాధవి, మున్సిపల్ కమిషనర్ కే.



సమ్మయ్య కు గురువారం బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకామారి శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి, జమ్మికుంట కు వెళ్లే మార్గం, బస్సు డిపో, సైదాపూర్ క్రాస్, పరకాల క్రాస్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేస్తే చాలా వరకు ప్రమాదాలని నివారణ చేయవచ్చని, సిసి కెమెరా లను అమర్చాలని కోరారు. బస్టాండ్ ప్రాంగణం మొదట్లో ఆటోలు, టూ వీలర్ వెహికిల్స్ ఉండడంతో బస్సులు వెళ్లడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో ఆ ప్రాంతం అంతా ట్రాఫిక్ జామ్ అవుతుందని, ఆ సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, భవిష్యత్తులో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోని ప్రజల ప్రాణాలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ సంఘం సత్యనారాయణ, బిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, తాడూరి మల్లేష్, రామచంద్రం, పంజాల వెంకటేశ్వర్లు, ఇస్మాయినా, నడిగోటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**సూర్య మల్లాపూర్**

వర్షాకాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై వైద్యసిబ్బంది, గ్రామపంచాయతి కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన



కల్పించాలని జడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డ్రై డే ఫ్రైడే నిర్వహించాలని పారిశుధ్య పనులు చేపట్టాలని పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివొ శశికుమార్ రెడ్డి, డాక్టర్ వాహినీ, ఎంపివొ జగదీష్, పంచాయతి కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పాస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా లాజరస్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం గురువారం జగిత్యాల పట్టణంలోని గోవిందు పల్లి యేసు రక్తం మినిస్ట్రీ చర్చిలో నిర్వహించారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా పాస్టర్ వెల్ఫేర్



అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జగిత్యాల జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా బదుగు లాజరస్, ఉపాధ్యక్షులుగా ఎదురి జాన్ పాల్, పల్లికొండ గిద్యోను,గజ్జల శామ్యూల్, ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి దూలూరి ప్రసాద్,సహా సంయుక్త కార్యదర్శి గా మల్యాల నరేష్, గుగ్గు లవత్ గంగారెడ్డి, మ్యక మహేష్, కోశాధికారిగా విరిగిరాల చంద్ర నీలయ్య, సహాయక కోశాధికారిగా కంకణాల రాజ్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా రెడవెన జయరాజు, సహాయక ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కొత్తూరు ఇస్సారు, సహాయక ఆర్గనైజింగ్ సెక్రెటరీగా మొలుగూరి రమేశ్, మీడియా కన్వీనర్ గా కె.వి మోహన్ రావు, సహాయక మీడియా కన్వీనర్ గా ఆరెల్లి యాదిద్య,లీగల్ అడ్వైజర్ గా డాక్టర్. ఏ. ఎజ్రా మల్లేశం,ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఒరుగంటి డేవిడ్, భువనగిరి ప్రకాశ్, పుప్పాల రాజకుమార్, పసుల అరోను, బైరి యేషయ్య, పల్లికొండ బర్నబాస్,బాలె దేవయ్య, సామ వినయ్ సాగర్, కొత్తూరి మైకెల్ ను ఎన్నుకున్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు గొట్టె రామచంద్రం ఆధ్వర్యంలో బిజెపి నాయకులు గురువారం పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు పండించే 14 పంటలకు మద్దతు ధర ను ప్రధాని నరేంద్ర మోడీ పెంచిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ పాల భిషేకం చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తడిచి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జింక వెంకటి, బోయిని నర్సయ్య, కస్తూరి జైహింద్ రెడ్డి, కస్తూరి రాజేందర్, యాస శంకర్, కాసార్ల శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# హామీలను వదిలేసి కక్ష సాధింపులకే పరిమితమైన గెలిచిన సంఘాలు

## - టిబిజికెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో గుర్తింపు సంఘం కార్మికులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి కక్ష సాధింపులకు పరిమితమవుతున్నాయని టిబిజికెఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ గేట్ మీటింగ్ కు టిబిజికెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికలకు ముందు కార్మికులకు ఎన్నో రకాల హామీలను ఆశ చూపి ఎన్నికల్లో గెలిచి సంవత్సరం కావస్తున్న ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేని దయనీయ స్థితిలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం గెలిచిన యూనియన్ నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని అన్నారు, 250 గజాల ఇంటి స్థలాల భూమి ఇంకా ఎప్పుడు ఇప్పిస్తారని ప్రశ్నించారు. ప్లేడేలు, పిహెచ్ డి కోతలను ఇంకెప్పుడు నివారిస్తారని మీరు ఇచ్చిన సమయం గుర్తులేదా అన్నారు. ప్రైవేటీకరణ అడ్డుకోవడం మాట మర్చిపోయారు అన్నారు. విజిలెన్స్ కేసులను త్వరితగతిన పరిష్కరించి పెండింగ్ డిపెండెంట్ కార్మికులందరినీ ఉద్యోగంలోకి తీసుకుంటానన్నమాట నేటికీ కార్యరూపం దాల్చడం లేదన్నారు. ఎన్నికలకు ముందు కార్మికులకు ఎన్నో రకాల హామీలను ఆశ చూపి ఎన్నికల్లో గెలిచి సంవత్సరం కావస్తున్న ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేని దయనీయ స్థితిలో ఉన్నాయని పేర్కొన్నారు. జాతీయ సంఘాలు రెండు దశాబ్దాల క్రితం పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరిట ఇప్పించిన ఘనత టిబిజికెఎస్ యూనియన్ దేనని అన్నారు. ఇతర సంఘాలుకు సాధ్యం కాని ఎన్నో హక్కులను తాము సాదించామని, మహిళలకు ఉద్యోగాలు, రూ.10 లక్షల ఇంటి రుణం, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, 16 శాతం నుంచి 32 శాతం వరకు లాభాల వాటా ,క్వాటర్లకు ఏసీ సదుపాయం, 1 శాతం ఎలక్ట్రికల్ చార్జెస్ మినహాయింపు లాంటివి ఎన్నింటినో సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మినిస్టీరియల్ స్టాఫ్ క్లరికల్ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్లు అయినా ఎండి.షరీఫ్, జె.మనోహర్, నాగారపు శ్రీనివాస్, ఉడుత వేద వ్యాస్, ఊకంటి శ్రీనివాస్ కా%శీ%పల్లి సత్యనారాయణ సీనియర్ నాయకులు ఉపేంద్ర చారి లతో పాటు సుమారు 20 మంది కార్మికులు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం లో చేరగా వారందరికీ యూనియన్ కండువాలు కప్పి సాధారంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సమావేశం ఓసీపీ-2 ఫిట్ సెక్రటరీ వేముల రవిశంకర్ అధ్యక్షతన నిర్వహించగా ఆర్జీ-3 %డ% ఏపీఎ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, ఉప ప్రధాన కార్యదర్శి పిగిలి సంపత్ రెడ్డి, సీనియర్ నాయకులు గండ్ర శేషగిరిరావు, కేంద్ర కమిటీ సభ్యులు పర్శ బక్కయ్య, దేవ శ్రీనివాస్, ఈసంపల్లి రమేష్, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఉరకొండ రమేష్, నాయకులు సుద్దాల తిరుపతి, దాసరి మల్లేష్, నడిపెల్లి ప్రదీప్ రావు, వీరగోని సంతోష్, గణేష్, వెంకటేష్, సురేష్, వివి గౌడ్ ,క్రాంతి యాదవ్, గండి శ్రీనివాస్, సతీష్, శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి , చింతల శ్రీనివాస్ రెడ్డి, మోహన్, సుధాకర్ రావు, మూగ శ్రీనివాస్ ,సహదేవ్, వేగోళం శ్రీనివాస్ ,శంకర్ , తిరుపతి, సంజీవ్, జోసెఫ్, కొండపర్తి తిరుపతి, ఆమ్లా శ్రీనివాస్, అన్ని విభాగాల కమిటీ సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు ఇండ్లు..!

### - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య, ఎలిగేడు**

పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు గురువారం సాయంత్రం బురహాన్ మియాపేటలో రూ.5లక్షలతో సీ సీ రోడ్డు, రూ.5లక్షలతో డ్రైనేజీ పనులను ప్రారంభించి,12 ఇందిరమ్మ గృహాలకు ముగ్గులు పోశారు. అలాగే సుల్తాన్ పూర్ లో 28 ఇండ్లకు, నర్సాపూర్ లోని ఇందిరమ్మ ఇల్లు సిసి రోడ్లు డ్రైనేజ్ రూ. 20 లక్షలతో నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక ఇల్లు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల ను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులను నిధులు వెచ్చించి నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరు 600 స్క్వేర్ ఫీట్లలోపు ఇంటిని నిర్మాణం చేపట్టినప్పుడే బిల్లు మంజూరు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎం ఆర్ ఓ యాకన్న ,ఎంపీడీవో భాస్కరరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, నాయకులు పరశురాములు, వెంకటేశ్వరరావు, కీర్తి శ్రీనివాస్ , ముద్ర వేణి రాజు, మోహన్ గౌడ్ , కొండ తిరుపతి గౌడ్, అప్పల రవి, రాయుడు, కీర్తి నరసయ్య,పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో టేకు రాంచందర్ (48) వ్యక్తి మానసిక స్థితి కోల్పోయి గురువారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.... మండల కేంద్రంలోని బుడిగ జంగాల కాలనీకి చెందిన టేకు రామ్ చందర్ గత 5 సంవత్సరాల నుండి మానసిక వ్యాధితో బాధపడుతు వైద్యం పొందుతున్నాడు. మానసిక వ్యాధి తీవ్ర తరం కావడంతో ఇంట్లో ఎవరు లేకపోవడంతో తాడుతో ఉరేసుకొని మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య భాగ్యలక్ష్మి, నలుగురు పిల్లలు కలరు. సమాచారం అందుకొన్న శిక్షణ ఎస్ఐ సాయికృష్ణ సంఘటన స్థలాన్ని సందర్శించారు.

# రాజన్న పేట ఇండ్లపై విచారణ

### - డిఎల్పిఓ నరేష్ విచారణ, స్పెషల్ ఆఫీసర్ మహేష్ లు

**సూర్య, బోయినపల్లి**



మండలం అనుబంధ గ్రామమైన రాజన్నపేటలోని 9 ఇండ్ల పరిహారంపై వరదవెల్లి గ్రామ పంచాయతీలో అధికారులు విచారణ జరిపారు. ఈ సందర్భంగా వరదవెల్లి గ్రామస్తులు మాట్లాడుతూ రాజన్నపేటకు చెందిన 9 ఇండ్లకు మధ్య మానేరు జలంలో ముంపుల గుర్తిన 12 గ్రామాలతోనే డబ్బులు తీసుకున్నారని మళ్లీ బై నెంబర్లతో ఒక కోటి 85 లక్షల రూపాయలు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు విచారణకు వచ్చినట్లు తెలిపారు. రెండవసారి ఇండ్లకు డబ్బులు తీసుకోకుండా చూడాలని అధికారులను కోరుతున్నట్లు తెలిపారు. దీనిపై డిఎల్పివో నరేష్ వివరణ అడగగా రాజన్నపేట గ్రామానికి చెందిన కొంతమందికి ముంపు గ్రామం కావడంతో డబ్బులు రాలేదని కోర్టుకెళ్లారని ఇదే విషయమై వరదలు గ్రామస్తులు బై నెంబర్లతో మళ్లీ డబ్బులు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి కార్యదర్శులను పిలిపించి విచారణ చేపడుతున్నామని కాగా గ్రామస్తులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడంతో విచారణను వాయిదా వేసినట్లు తెలిపారు డీఎల్పిఓ నరేష్ తో పాటు సిరిసిల్ల తాసిల్దార్ మహేష్ బోయిన్పల్లి మండల పంచాయతీ అధికారి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ నినాదాన్ని నిజం చేస్తూ నిన్నటి రోజున ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచడం సంతోషదాయకమన్నారు. అలాగే మన దేశ జవాన్లకు మద్దతుగా యుద్ధ పరికరాలు సమకూర్చి ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కు పునాదులు వేయడాన్ని గుర్తు చేశారు. కిషన్ మోర్చా అధ్యక్షులు మామిండ్ల లక్ష్మీరాజం మాట్లాడుతూ ఖరీఫ్ పంటలకు మద్దతు ధరలు పెంచడ%శీ%తో మోదీకి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి, అన్నం నరసయ్య, బిల్ల కృష్ణారి, నేరెళ్ల సాయి, బుర్ర మనీష్, కొన్నాల రఘుపతి, బిజెపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాళేశ్వరం డైరెక్టర్ కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లైన్స్ క్లబ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాట సత్యంని ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. 12 రోజులు సరస్వతీ పుష్కరాలు జరిగితే అక్కడే ఉండి రామగిరి మండలం కు సంబంధించిన ప్రజలకు పార్టీలకతీతంగా వారికి సహాయ, సహకారాలు అందించిన ఘనత కాటం సత్యం కు దక్కుతుందని మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మొలమూరు శ్రీనివాస్, డైరెక్టర్స్ బెల్లం శ్రీనివాస్, కళాధర్ రెడ్డి, సురేష్ బాబు చారి, నజీమ్, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# లద్నాపూర్ లో సోషల్ ఆడిట్ గ్రామసభ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 2024-25 సంవత్సరం కు సంబంధించి సోషల్ ఆడిట్ గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభ కు ముఖ్య అతిధిగా ఎంపిడిఓ బ్రది శైలజ రాణి హాజరై మాట్లాడారు. రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొమురయ్య, ఎస్ ఆర్ పి రమేష్, టిఎ అఖిల, పంచాయతీ కార్యదర్శి సతీష్, గ్రామ ప్రజలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ప్రతి రోజు యోగా చెయ్యాలి

### - డాక్టర్ కళ్యాణి

**సూర్య, కోనరావుపేట**



మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే యోగా ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో భాగంగా మారాల్సిన అవసరం ఉందని ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కళ్యాణి తెలిపారు. కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామంలో ఒకే భూమి - ఒకే ఆరోగ్యం" అనే కార్యక్రమంలో భాగంగా జరిగిన యోగా శిక్షణా శిబిరంలో ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ సంవత్సరం జూన్ 21న జరగనున్న 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో 25 రోజులపాటు యోగా శిక్షణా కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. నిపుణులు ప్రతిరోజూ వివిధ యోగా ఆసనాలపై శిక్షణ అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యోగా నిపుణులు అశోక్, పుష్పలతలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంతో పాటు మామిడిపల్లి, బావుసాయిపేట గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి హౌసింగ్ డీఈ రాజ్ కుమార్ కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ రెడ్డి, తహశీల్దార్ వరలక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్ , కాంగ్రెస్ నాయకులు దేవరకొండ నరసింహాచారి, చందనగిరి గోపాలస్వామి పాల్గొన్నారు.

